www.prajanaava.in
Telugu Daily

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు : 08 | వెల : 5.00

Published from: Karimnagar, Circulated to: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad

హైదరాబాద్ | సంపుటి : 2 | సంచిక : 51 | ఆదివారం | 4 ఆగస్టు 2024




రెండో వన్డేకు వాన ముప్పు 8 లో..

## అమెరికా పర్యటనకు సీఎం రేవంత్


- మంత్రి శ్రీధర్ బాబుతో పాటు అధికారుల బృందం
- పది రోజుల పాటు పలు దిగ్గజ కంపెనీలతో చర్చలు



**ఖైరతాబాద్, ప్రజానావ:**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అమెరికా ప్రయాణం ప్రారంభం కానుంది. శనివారం రాత్రి ఆయన శంషాబాద్ విమానాశ్రయం నుంచి బయల్దేరి వెళతారు. మధ్యాహ్నానికి ఆయన అమెరికా చేరుకుంటారు. దాదాపు పదిరోజుల పాటు అమెరికా, దక్షిణ కొరియా దేశాల్లో జరిగే ఈ టూర్‌లో వివిధ పారిశ్రామికవేత్తలతో సమావేశమవుతారు సీఎం రేవంత్ రెడ్డి. ఈ టూర్‌లో సీఎం రేవంత్‌రెడ్డితోపాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు కూడా ఉన్నారు. వేకువజామున 4.35 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు కలిసి అధికారుల బృందంతో అమెరికా, దక్షిణ కొరియా టూర్‌కు వెళతారు. మధ్యాహ్నం మూడు గంటలకు ఈ బృందం న్యూయార్క్ చేరుకుంటుంది. ఆరోజు విశ్రాంతి తీసుకున్న తర్వాత నాల్గో తేదీ నుంచి అధికారిక కార్యక్రమాల్లో సీఎం బృందం పాల్గొంటుంది.

మిగతా 2 లో



# 3 నెలల్లో ఎల్ఆర్ఎస్ ప్రక్రియ పూర్తి

- నిబంధనలకు లోబడి దరఖాస్తుల క్రమబద్ధీకరణ
- నాలుగేళ్లేగా దరఖాస్తుదారులు ఎదురుచూపులు
- కలెక్టర్లను ఆదేశించిన రెవెన్యూ మంత్రి పొంగులేటి

**హైదరాబాద్ బ్యూరో, ప్రజానావ:**

తెలంగాణ రాష్ట్రంలో నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్న లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) పక్రియను 3 నెలల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు. శనివారం భూపాలపల్లి పర్యటనలో ఉన్న మంత్రి శ్రీనివాస్‌రెడ్డి అక్కడి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నిబంధనలకు లోబడి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను క్రమబద్ధీకరించాలని సూచించిన మంత్రి.. ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సి ఉందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం 2020 ఆగస్టు 31 నుంచి అక్టోబర్ 31 వరకు ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను తీసుకుంది. అప్పట్లో 25.70లక్షలు రాగా అందులో హెచ్ఎండీఏ పరిధిలో 3.58లక్షలు, జీహెచ్ఎంసీ పరిధిలో 1.06 లక్షలు, మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల పరిధిలో 13.69 లక్షలు, గ్రామ పంచాయతీల్లో 6లక్షలు, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో 1.35లక్షలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ దరఖాస్తుదారులు నాలుగేళ్లేగా ఎదురు చూస్తున్నారని, వీటి పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. నిబంధనలను దృష్టిలో ఉంచుకుని భూముల క్రమబద్ధీకరణలో అక్రమాలకు తావులేకుండా ఎల్ఆర్ఎస్ పక్రియను మూడు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు.

మిగతా 2 లో

## వయనాడ్ సహాయక చర్యలకు మోహన్ లాల్

ఆర్మీ కల్నల్ హోదాలో పాల్గొన్న స్టార్



7 లో..

## అసెంబ్లీలో కావాలనే రెచ్చగొట్టారు

- ఎమ్మెల్యే దానం నాగేందర్


3 లో..



## శ్రీశైలంలో పర్యాటకుల సందడి

- ప్రాజెక్టు అందాలు వీక్షించేందుకు భారీగా రాక
- వాహనాలతో 10కి.మీ. మేర ట్రాఫిక్ జామ్

3 లో..



## రెండు లక్షల ఉద్యోగాల భిక్ష కేసీఆర్‌దే

- ఏ రాష్ట్రంలో కూడా ఇంతగా ఉద్యోగాల భర్తీ చేయలే
- దానం నాగేందర్ వ్యాఖ్యలు నీచాతి నీచం
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విమర్శలు

2 లో..

## తెలంగాణలో పలువురు ఐఏఎస్‌ల బదిలీ

- ఎస్సీ డెవలప్‌మెంట్ కమిషనర్‌గా టీకే శ్రీదేవి

7 లో..

## పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు

- ఇజ్రాయిల్‌లో భారతీయులు అప్రమత్తంగా ఉండాలి
- హెచ్చరికలు చేసిన భారత ప్రభుత్వం

3 లో..



# పేదల సంక్షేమం లక్ష్యంగా కాంగ్రెస్ పాలన

- రైతులను రాజులను చేయాలన్నదే సంకల్పం
- రుణమాఫీ, రైతు భరోసాతో వారికి అండగా నిలిచాం
- ఇందిరమ్మ ఇళ్లను యుద్ధపాతిపదికన పూర్తి చేస్తాం
- కాంగ్రెస్ పాలనను చూసి తట్టుకోలేక పోతున్న బీఆర్ఎస్
- కాళేశ్వరం కుంగినా కించిత్ పశ్చాత్తాపం లేని నేతలు
- భూపాలపల్లి జిల్లాలో ఎకరాకు కూడా నీరివ్వని నేతలు
- భూపాలపల్లి జిల్లాలో ఇండస్ట్రియల్ పార్క్‌కు మంత్రుల శంకుస్థాపన

**జయశంకర్ భూపాలపల్లి, ప్రజానావ:**

పేదోడి ఆలోచనకు అనుగుణంగా గాంధీనగర్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రజల దీవెనలతో రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం తమ ప్రభుత్వానికి రెండు రెండు కళ్లు, జోడెడ్ల లాగా సాగుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పిన మాట ప్రకారం రైతు రుణమాఫీ, రైతు భరోసా, పంటకు ఇన్స్‌రెన్సు, విత్తనాలకు సబ్సిడీ ఇస్తూ రైతులను రాజులుగా చేస్తున్నామని వెల్లడిరచారు. శనివారం భూపాలపల్లి జిల్లాలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, సీతక్క పర్యటించారు. గాంధీనగర్ ఇండస్ట్రియల్ పార్క్‌కు శంకుస్థాపన చేశారు. వన మహోత్సవంలో మంత్రులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్యేలు కోరిన విధంగా భూములు సాగు చేసుకుంటున్న వారికి పట్టాలు ఇస్తామని తెలిపారు.

మిగతా 2 లో

## అక్రమంగా బీఆర్ఎస్ కార్యాలయ నిర్మాణం

- త్వరగా కూల్చేయాలన్న మంత్రి కోమటిరెడ్డి

2 లో..



## అసెంబ్లీలో బీఆర్ఎస్ గొంతు నొక్కారు

- చర్చలకు అవకాశం లేకుండా చేశారు
- కేసీఆర్‌ను తిట్టేందుకు సభను నడిపారు
- మాజీ మంత్రి వేముల ప్రశాంతరెడ్డి విమర్శలు

3 లో..





## దళితబంధు దారి మళ్లితే చర్యలు

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క హెచ్చరిక

2 లో..

# 3 నెలల్లో ఎల్ఆర్ఎస్ ప్రక్రియ పూర్తి

(మొదటిపేజీ తరువాయి)

ఈ ప్రభుత్వంపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారన్న మంత్రి.. దళారుల ప్రమేయం లేకుండా సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. లక్షలాది కుటుంబాలకు లబ్ధి చేకూర్చే ఎల్ఆర్ఎస్‌ను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. నిబంధనల ప్రకారం మాత్రమే భూముల క్రమబద్ధీకరణ జరగాలని, ఎలాంటి అక్రమాలకు తావులేకుండా ఈ పక్రియను మూడు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. తమ ప్రభుత్వం విరీద ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, మధ్య దళారుల ప్రమేయం లేకుండా సాధారణ ప్రజానీకానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పక్రియలో ముఖ్యంగా ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు. ఇందుకోసం, జిల్లాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకోవాలని, సిబ్బంది కొరత ఉంటే ఇతర శాఖల నుంచి డిప్యుటేషన్‌పై తీసుకోవాలని, ప్రతిపాదనలు పంపిస్తే రెవెన్యూ శాఖ నుంచి సిబ్బందిని సర్దుబాటు చేస్తామని తెలిపారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనకు రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులతో కూడిన మల్టీ డిసిప్లినరీ బృందాలను ఏర్పాటుచేయాలని ఆదేశించారు. క్రమబద్ధీకరణ దరఖాస్తులపై జారీచేసిన నోటీసులకు సంబంధించిన సమస్యలను నివృత్తి చేసేందుకు అన్ని జిల్లా కలెక్టరేట్‌లు, స్థానిక సంస్థల కార్యాలయాల్లో సహాయ కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ, మున్సిపాలిటీ లు మినహా మిగిలిన ప్రాంతాల దరఖాస్తులను జిల్లా కలెక్టర్లు పర్యవేక్షిస్తారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కార పక్రియలో భాగస్వాములయ్యే అన్ని స్థాయిల సిబ్బంది, అధికారులకు తక్షణమే శిక్షణ చేపట్టాలని అన్నారు. ఎల్ఆర్ఎస్ విధివిధానాలను విడుదల చేసిన నేపథ్యంలో అమలుకు అవసరమైన కార్యాచరణను వెంటనే చేపట్టాలని, జిల్లా కలెక్టర్‌లు ఈ పక్రియను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న ఏడు జిల్లాల్లో అత్యంత విలువైన భూములు ఉన్నాయని ఈ జిల్లాల్లో లే అవుట్ల క్రమబద్ధీకరణ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తమ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రాష్ట్రంలోని పట్టణ, గ్రావిరీణ ప్రాంతాల్లో ప్రణాళికాబద్ధమైన స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహిస్తుందని తెలిపారు. వారి ఆస్తులకు చట్టపరమైన గుర్తింపుతో సహా ఆమోదించిన లే అవుట్ల ద్వారా అభివృద్ధిని ప్రోత్సహిస్తుందని చెప్పారు. ఆమోదించిన లేఅవుట్ యజమానులు, ఇంటి నిర్మాణాలకు భవన నిర్మాణ అనుమతులు పొందేందుకు, బ్యాంకు రుణాలు పొందేందుకు, కొనుగోలు చేయడానికి, విక్రయించడానికి సహాయపడుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# అమెరికా పర్యటనకు సీఎం రేవంత్

(మొదటిపేజీ తరువాయి)

నాల్గో తేదీన మొదట న్యూజెర్సీలో ఉన్న ప్రవాస తెలంగాణ ప్రజలతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అవుతారు. వీలున్నంత వరకు రాష్ట్రాభివృద్ధి కోసం ప్రయత్నాలు చేయాలని వారిని కోరనున్నారు. అనంతరే ఐదారు తేదీల్లో వాణిజ్య, వ్యాపార ప్రతినిధులతో న్యూయార్క్‌లో రేవంత్ టీం సమావేశం కానుంది. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించనుంది. ఆరో తేదీ పెప్సికో, హెచ్‌సీఏ ప్రతినిధులతో చర్చలు జరుపుతారు. న్యూయార్క్ నుంచి వాషింగ్టన్ చేరుకొని అక్కడ వరల్డ్ బ్యాంకు ప్రతినిధులతో భేటీ అవుతారు. ఏడో తేదీన డల్లస్‌లో బిజినెస్ సంస్థల ప్రతినిధులతో మరో భేటీ ఉంటుంది. అక్కడ గాంధీ స్మృతి కేంద్రాన్ని సందర్శిస్తారు. తర్వాత రోజు శాన్‌ఫ్రాన్సిస్కోలో యాపిల్ ఉత్పాదక బృందం, ట్రైనెట్ సీఈవో, ఇతర వ్యాపర సంస్థల ప్రతినిధులు, 9న గూగుల్, అమెజాన్ సంస్థ ప్రతినిధులతో సమావేశమవుతారు. ఆ రోజు సాయంత్రం తెలంగాణ ఎన్ఆర్ఐలతో మాట్లాడనున్నారు. అక్కడి నుంచి సీఎం నేరుగా దక్షిణకొరియా చేరుకుంటారు. సియోల్‌లో 12,13 తేదీల్లో ఎల్బీ, శామ్‌సంగ్ సహా వివిధ వ్యాపార సంస్థల అధినేతలతో భేటీ అవుతారు. తెలంగాణలో పెట్టుబడులకు అవకాశం ఉన్న పరిస్థితులు వాళ్లకు వివరించనున్నారు. అనంతరం అక్కడ నుంచి బయల్దేరి హైదరాబాద్ చేరుకుంటారు. పద్నాలుగు రోజుల పాటు ముఖ్యమంత్రి అమెరికా, దక్షిణ కొరియా దేశాల పర్యటన చేయనున్నారు. ఆగస్టు 14 వరకూ సీఎం షెడ్యూల్ కొనసాగనుంది. సీఎం వెంట సీఎస్ శాంతి కుమారి, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబులు సైతం విదేశాలకు వెళ్లనున్నారు. ఆగస్టు 5 వ తేదీన మరో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అమెరికా వెళ్లనున్నారు. నేటి నుంచి 9 వ తేదీ వరకూ న్యూయార్క్, వాషింగ్టన్, డల్లాస్, శాన్ ఫ్రాన్సిస్కో, నగరాల్లో పర్యటించనున్నారు. అమెరికాలో పలువురు వ్యాపార వేత్తలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు చేసుకోనుంది. 5వ తేదిన న్యూయార్క్ కాగ్నిజెంట్ సీఈఓతో భేటీ కానున్నారు. 6న పెప్సికో, హెచ్‌సీఏ ఉన్నతాధికారులతో సమావేశంతో పాటు ఐటి సంస్థలతో భేటీ కానున్నారు. 7న చార్లెస్ స్కాబ్ హెడ్, మహాత్మా గాంధీ మెమోరియల్‌ను సందర్శించనున్నారు. 8వ తేదీన కాలిఫోర్నియాలో ట్రినెట్ సీఈఓ, ఆరమ్, ఆమ్ జెన్ సంస్థల ప్రతినిధులతో భేటీ కానున్నారు. 9న గూగుల్ సినియర్ ప్రతినిధులతో సమావేశం జరిగింది. 10న అమెరికా నుంచి బయలుదేరి 11న దక్షిణ కొరియాకు సీఎం బృందం వెళ్లనుంది. 12న సియోల్‌లో యూయూ పార్మ, కొరియన్ ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ ప్రతినిధులతో సమావేశం కానుంది. 13న హాన్ రివర్ ప్రాజెక్టుపై డిప్యూటీ మేయర్ జూ యంగ్ టాయ్‌తో భేటీ కానుంది. 14న హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం కానున్నారు. గడిచిన సారి విదేశాల పర్యటనతో నలబ్కై వేల కోట్ల పెట్టుబడులను రేవంత్ తీసుకొచ్చారు. ఈ పది రోజుల పాటు పారిశ్రామిక దిగ్గజాలతో 52 సమావేశాల్లో పాల్గొననున్నారు. రూ.50 వేల కోట్ల పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు ఉంటాయని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఐటీ, ఫార్మా, ఇతర పరిశ్రమల రంగంలో ఇప్పటికే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టిన పలు అంతర్జాతీయ సంస్థల ప్రధాన కార్యాలయాల్లో కంపెనీల అధిపతులతో సీఎం నేతృత్వంలోని బృందం సమావేశం కానుంది.

# 2 లక్షల ఉద్యోగాల భిక్ష కేసీఆర్‌దే

- ఏ రాష్ట్రంలో కూడా ఇంతగా ఉద్యోగాల భర్తీ చేయలే
- దానం నాగేందర్ వ్యాఖ్యలు నీచాతి నీచం
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విమర్శలు



**ఖైరతాబాద్, ప్రజానావ:** దేశంలో 2లక్షల 2 వేల ఉద్యోగాలు భర్తీ చేసింది కేసీఆర్ మాత్రమేనని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. ఏ రాష్ట్రంలో కూడా ఇన్ని ఉద్యోగాలు భర్తీ చేయలేదని ఆయన తెలిపారు. అసెంబ్లీ విరీడియా పాయింట్ వద్ద శనివారం పాడి కౌశిక్ రెడ్డి విరీడియాతో మాట్లాడుతూ.. తన సవాలుకు కాంగ్రెస్, బీజేపీ నోరు మెదపడం లేదని విమర్శించారు. నిరుద్యోగుల కోసం తాము కొట్లాడుతుంటే.. దానం నీచమైన మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. దానం మాటలన్నీ నిరుద్యోగులను ఉద్దేశించినవేనని చెప్పారు. దానం బెదిరింపులకు భయపడేవాళ్లు ఎవరూ లేరని స్పష్టం చేశారు. దానం చేసిన వ్యాఖ్యలపైనా కౌశిక్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నడిబొడ్డున తిరుగుతున్నా.. ఎక్కడికి రమ్మంటావో చెప్పు అంటూ సవాలు విసిరారు. లక్ష్మారెడ్డి, సుధీర్ రెడ్డి ఉప్పల్‌లో ఉరికించింది మరిచిపోయావా అని ప్రశ్నించారు. దానం నాగేందర్ రెడ్డికి ఎమ్మెల్యే పదవి కేసీఆర్ పెట్టిన భిక్ష అని కౌశిక్ రెడ్డి తెలిపారు. దానం నాగేందర్‌కు సిగ్గుంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ఇచ్చిన 30వేల ఉద్యోగాలు కూడా సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చినట్లుగా చెప్పుకుంటున్నారని పాడి కౌశిక్ రెడ్డి మండిపడ్డారు. రేవంత్ రెడ్డి సిగ్గులేకుండా అబద్దాలు చెబుతున్నారని విమర్శించారు. అసెంబ్లీలో శుక్రవారం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాబ్ క్యాలెండర్‌పైనా కౌశిక్ రెడ్డి విమర్శలు గుప్పించారు. జాబ్ క్యాలెండర్‌లో ఉద్యోగ ఖాళీల వివరాలు లేవని ఆయన అన్నారు. జాబ్ క్యాలెండర్‌పై ఎవరి సంతకం లేదని పేర్కొన్నారు. తేదీలు, ఉద్యోగ ఖాళీలతో జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి.. ఇప్పుడు సీఎం, డిప్యూటీ సీఎం సిగ్గులేకుండా అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. శాసనసభలో బీఆర్ఎస్ సభ్యులపై ఇష్టమొచ్చినట్లుగా అసభ్య పదజాలంతో దూషించిన దానం నాగేందర్‌పైనా కౌశిక్ రెడ్డి సీరియస్ అయ్యారు. దానం నాగేందర్‌కు ముఖ్యమంత్రి మైక్ ఇప్పించి తమను తిట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో దానం నాగేందర్ సంస్కారం లేకుండా మాట్లాడారని మండిపడ్డారు.



# పేదల సంక్షేమం లక్ష్యంగా కాంగ్రెస్ పాలన

(మొదటిపేజీ తరువాయి)

ఈ నెల చివరి వరకు 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను యుద్ధ ప్రాతిపదికన ప్రతి గ్రామానికి ఇస్తామని ఉద్ఘాటించారు. కేసీఆర్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇస్తామని ఇదిగో అదిగో అని మాయ మాటలు చెప్పి పదేళ్లలో కేవలం 1.50 లక్షల ఇళ్లను మాత్రమే కట్టిందని.. కానీ తమ ప్రభుత్వం మొదటి విడతలోనే 4.50 లక్షల ఇళ్లు కట్టిస్తుందని అన్నారు. కేంద్ర బ్జడెట్‌లో తెలంగాణ పేరు ఎత్తలేదని, రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరణి వల్లే బీఆర్ఎస్ కొంప మునిగిందన్నారు. ధరణితో అనేక కుటుంబాలు రోడ్డున పడ్డా.. ఇంకా బీఆర్ఎస్ నేతలకు సిగ్గు రాలేదని విమర్శించారు. అసెంబ్లీలో నిస్సిగ్గుగా ఇంకా ధరణిని సమర్థించుకుంటున్నారని విమర్శించారు. రైతును రాజు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడుతుందన్నారు. ప్రభుత్వ భూముల్లో సాగుచేసే వారి వివరాలు సేకరించాలని కలెక్టర్‌కు మంత్రి ఆదేశించారు. త్వరలోనే సాగుచేసే అర్హులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తామన్నారు. రానున్న నెల రోజుల్లో 4.5 లక్షల ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్క పథకాన్ని విరీ గుమ్మానికి చేరుస్తామని చెప్పారు. భూపాలపల్లికి ఇండస్ట్రియల్ పార్క్ రావడం సంతోషకర మని మంత్రి సీతక్క తెలిపారు. ఉద్యోగాల వేటలో చాలా మంది ప్రజలు ఉపాధి కోసం పట్టణాలకు వెళ్తున్నారని చెప్పారు. మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో మారుమూల ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని అన్నారు. వీటి వల్ల భూపాల పల్లి యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని వెల్లడిర చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణిని తీసుకువచ్చి ఎందరినో ఇబ్బందులు పెట్టారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమాతను తెచ్చి విజయవంతంగా ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. జాబ్ క్యాలెండర్ తెచ్చామని చెప్పారు. స్కిల్ ఇండియా ద్వారా యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని అన్నారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రుణమాఫీ జరిగిందని గుర్తుచేశారు. ఇప్పుడు రేవంత్‌డ్డి నాయకత్వంలో ఓకేసారి రూ.2లక్షల రుణమాఫీ చేశామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనను చూడలేకే బీఆర్ఎస్ నేతలు ధర్నాలు చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మరుసటి రోజు నుండే బీఆర్ఎస్ నేతలు అక్కసు వెళ్లగక్కుతున్నారని విమర్శించారు. రుణమాఫీ చేస్తుంటే కూడా జీర్ణించుకోలేక పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం బద్నాం చేయడమే లక్ష్యం గా పెట్టుకున్నారని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు 7 లక్షల కోట్లు అప్పులు చేసి బయటపడ్డారని తెలిపారు. 10 ఏళ్లలో ఉద్యోగాలు ఇవ్వనీ బీఆర్ఎస్ ఇప్పుడు కొలువు కోసం కొట్లాడం సిగ్గుచేటన్నారు. ఉద్యోగాలు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టిన నాయకులే ఇప్పుడు ధర్నాలు చేయడం విడ్డూరమన్నారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తే తట్టుకోలేక విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. ధరణి వల్ల సామాన్యులు, పేద రైతులు చాలా ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ధరణిని భూమాతగా మారుస్తామంటే అడ్డుతగులుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూపాలపల్లి జిల్లా ప్రజలకు ఈరోజు చాలా శుభపరిణామం అని అన్నారు. వర్షాలతో దెబ్బతిన్న రహదారుల నిర్మాణానికి 97 కోట్లు మంజూరు చేశామన్నారు.. త్వరలోనే ములుగులో స్థల సేకరణ చేసి ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తామన్నారు. ఉద్యోగాలు కూడా పల్లెలలో ఎలా క్రియేట్ చెయ్యాగలమో మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో చేస్తామన్నారు. ప్రభుత్వ బాధ్యతలు విస్మరించకుండా అభివృద్ధి చేస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. భూపాలపల్లి జిల్లాలో నీటి వనరులు, ఖనిజ సంపద ఉందని చెప్పారు. అశాస్త్రీయ బద్ధంగా మేడిగడ్డ బ్యారేజి కడితే కుంగిపోవడం ప్రజలంతా చూశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏదో కుట్ర చేసిందని బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం సరికాదని చెప్పారు. అధికారు లను ప్రజల వద్దకు తీసుకెళ్లడం కోసం ప్రభుత్వం ముందుకు సాగుతుందని వివరించారు. అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ఏర్పాటు చేశామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. మంత్రి సీతక్క, సీఎం రేవంత్ రెడ్డి మహిళలను లక్షాధికారులను చేస్తామంటే ప్రతిపక్షాలు విమర్శలు చేశాయని మండిపడ్డారు. ఈ రోజు కోటి మందిని స్వశక్తి మహిళా గ్రూపు సభ్యులుగా చేర్చి మహిళలను లక్షాధికారులు చేయడానికి ప్రణాళికలు రూపొందిం చామని అన్నారు. ఎమ్మెల్యేలు ఇక్కడ పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి ఎంతో కష్టపడ్డారని అన్నారు. 200 పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. మొట్టమొదటి పరిశ్రమకు శంకుస్థాపన చేస్తామని చెప్పారు. ఐటీ రంగ ఉద్యోగులు కూడా జిల్లాల్లో సాఫ్ట్‌వేర్ కంపెనీలు కావాలని కోరుతున్నారని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. కాళేశ్వరం నిర్మించి భూపాలపల్లికి ఎకరాకు కూడ ఆనీరందించలేక పోయారని అన్నారు. ప్రాజెక్టులు ఉన్నా పనికిరాకుండా, ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగ్ పడకుండా ఉన్నాయని అన్నారు. ఇంతకన్నా దౌర్భాగ్యం ఉంటుందా అని అన్నా రు. పదేళ్ల పాటు చేయాల్సిన అరచకాలన్నీచేసి ఇప్పుడు కాంగ్రెస్ మంచి పనులు చేస్తుంటే విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.




# దళితబంధు దారి మళ్లితే చర్యలు

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క హెచ్చరిక

**ఖమ్మం, ఆగస్ట్ 3 :** దళితబంధు దారి మళ్లితే ఊరుకునేది లేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క హెచ్చరించారు. చింతకానిలో దళిత బంధు అమలుపై డిప్యూటీ సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వారం లోపల దారి మళ్లిన వాటిని తిరిగి లబ్దిదారులకు అప్పగించాలన్నారు. దుర్వినియోగంలో లబ్దిదారుని పాత్ర ఎంతో స్పెషల్ ఆఫీసర్లది కూడా అంతేనన్నారు. దళిత బంధు పథకంలో చింతకాని మండలం శాచ్యురేషన్ పద్ధతిలో ఎంపికైందని, మొదటి దశ విజయవంతంగా పూర్తి చేసిన వారికి రెండో విడుత నిధులు విడుదల చేస్తామని చెప్పారు. దళిత బంధు కింద మంజూరైనవి లబ్దిదారుల వద్ద ఉన్నాయా? లేదా? అవి దారి మళ్లాయా..? అనేది అధికారులు గుర్తించాలన్నారు. ఇతరులకు అమ్మారా, బదిలీ చేశారా? అనేది తేల్చాలని సూచించారు. వాటన్నిటిని వారంలోగా గుర్తించి తిరిగి లబ్దిదారులకు అందించేందుకు ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. దళిత బందు కింద మంజూరైన యూనిట్లను అమ్మడం, బదిలీ చేయడం నేరమని చెప్పారు. మేకలు, గొర్రెలు ఎందుకు చనిపోయాయని డిప్యూటీ సీఎం లబ్దిదా రులను ప్రశ్నించారు. వాటికి బీమా ఇప్పించారా..? అని అడిగారు. బర్రెలు, ఆవులు ఏమయ్యాయి..? వాటిని ఎక్కడ అమ్ముకున్నారని డిప్యూటీ సీఎం ప్రశ్నించారు. సీబీలు, ట్రాలీలను ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ పనులలో ఉప యోగించాలని అధికారులకు సూచించారు. జేసీబీ యజమానులకు, కాంట్రాక్టర్లకు మధ్య అధికారులు అనుసంధాన కర్తలుగా వ్యవహరించాలన్నారు.

# కేదార్‌నాథ్‌లో చిక్కుకున్న తెలుగువారు

## ఆహారం, నీరు దొరక్క అవస్థలు
## సాయం కోసం కేంద్రమంత్రి బండికి వినతి

**న్యూఢిల్లీ:** ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నారు. కేదార్‌నాథ్ ప్రాంతంలో అయితే కుండపోతగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో కేదార్‌నాథ్‌కు వెళ్లిన అనేక మంది యాత్రికులు వర్షాలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఎదురయ్యింది. అలాగే పలువురు తెలుగు యాత్రికులు కూడా కేదార్‌నాథ్ వద్ద వరదల్లో చిక్కుకున్నట్లు తెలుస్తోంది. క్లౌడ్ బరస్ట్, భారీ వర్షాల కారణంగా నడక మార్గం దెబ్బతిన్నది. గౌరీకుండ్ %-% కేదార్‌నాథ్ మధ్య 13 చోట్ల మార్గం విధ్వంసమైంది. దీంతో పలువురు యాత్రికులు ఎక్కడికక్కడ చిక్కుకుపోయారు. దీంతో పోలీసులు, సహాయక బృందాలు యాత్రికులను హెలీకాప్టర్లతో తరలిస్తున్నారు. అయితే అక్కడి ప్రతికూల వాతావరణం సహాయ చర్యలకు విఘాతం కల్గిస్తున్నది. స్థానికులకే ప్రాధాన్యతనివ్వడంతో దూరప్రాంత యాత్రికులు అక్కడే నిలిచిపోయారు. దీంతో ఆహారం, నీరు అందక యాత్రికులు ఇబ్బందులు పడుతున్నారు. కాగా.. కేదార్‌నాథ్ స్వర్గ రోహిణి కాటేజిలో పలువురు తెలుగు యాత్రికులు సహాయం కోరుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు మెసేజ్ చేశారు. ఆహారం, నీరు దొరక్క ఇబ్బందులు పడుతున్నామని తమకు సహాయం అందించాల్సింది గా కేంద్రమంత్రిని తెలుగు యాత్రికులు కోరారు. వెంటనే స్పందించిన బండి సంజయ్.. ఉత్తరాఖండ్ అధికార యంత్రాంగంతో మాట్లాడారు. వారిని సురక్షితంగా బయటకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# స్టేషన్ ఘన్‌పూర్ రైల్వే స్టేషన్‌లో గంజాయి స్వాధీనం

**వరంగల్, ప్రజానావ:** స్టేషన్ ఘన్‌పూర్ రైల్వే స్టేషన్‌లో పోలీసులు ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని, గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. అదే సమయంలో మహారాష్ట్రకు చెందిన మనోహర్ భాగ్వాన్ అనే వ్యక్తి గోల్కొండ రైలు దిగి పోలీసులను చూసి రైల్వే స్టేషన్ నుంచి పారిపోయేందుకు యత్నించాడు. గమనించిన పోలీసులు ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా.. గంజాయి తరలిస్తున్నట్లు తేలింది. నిందితుడి వద్ద నుంచి సుమారు ఒక రూ. 1.77లక్షల విలువ చేసే 7 కిలోల 100 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండుకు తరలించారు. గంజాయి విక్రయించడం, కొనడం సేవించడం చట్టరీత్యా నేరమని, గంజాయిని ఎవరైనా సరఫరా చేస్తే సమాచారం ఇవ్వాలని ప్రజలను మీడియా సమావేశంలో జనగామ వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ కోరారు.

# అక్రమంగా బీఆర్ఎస్ కార్యాలయ నిర్మాణం

## త్వరగా కూల్చేయాలన్న మంత్రి కోమటిరెడ్డి

**నల్లగొండ, ప్రజానావ:** జిల్లా కేంద్రంలో అనుమతి లేకుండా నిర్మించిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని వెంటనే కూల్చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రానికి వచ్చిన మంత్రి కోమటిరెడ్డి.. మున్సిపల్ కౌన్సిల్ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం కమిషనర్, అడిషనల్ కలెక్టర్‌ను పిలిచి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని కూల్చేయాలని ఆదేశాలు జారీ చేశారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్రకుమార్‌కు ఇవాళ వ్యక్తిగతంగా నోటీసులు అందజేసి, తాను అమెరికా వెళ్లి వచ్చే లోగా అంటే ఈ నెల 11వ తేదీలోగా పార్టీ ఆఫీసును కూల్చేయాలని కమిషనర్‌ను ఆదేశించారు. లేదంటే కమిషనర్‌పై కేసు పెట్టి ఎందుకు కూల్చడం లేదో విచారించి జైలుకు పంపించాలని అడిషనల్ కలెక్టర్‌ను ఆదేశించారు. కమిషనర్ ఈ విషయంలో స్పందించకపోతే దగ్గరుండి బీఆర్ఎస్ ఆఫీసు కూల్చే విధంగా బాధ్యత తీసుకోవాలని మున్సిపల్ ఛైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డిని మంత్రి సూచించారు. ప్రభుత్వ భూమిని అక్రమంగా అక్రమించుకున్నారని మంత్రి ఆరోపించారు. బీఆర్ఎస్ ఆఫీసు రేకులను విప్పి పార్టీ అధ్యక్షుడి ఇంటి దగ్గర పెట్టేసి వెంటనే కూల్చేయాలని అధికారులను ఆదేశించారు. అక్కడ సవిరీప కాలనీలకు మంచినీటి సరఫరా నిమిత్తం 20 లక్షల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంక్ నిర్మాణానికి నివేదిక సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను సూచించారు. అదేవిధంగా స్త్రీ నిధి భవనం సైతం అక్కడ నిర్మించి పూర్తిస్థాయిలో ప్రభుత్వ కార్యాలయాలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ను ఆదేశించారు.



## శ్రీశైలంలో పర్యాటకుల సందడి

### ప్రాజెక్ట్ అందాలు వీక్షించేందుకు భారీగా రాక

### వాహనాలతో పదికిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్

**శ్రీశైలం, ప్రజానావ:** శ్రీశైలం జలాశయం పది గేట్లను ఎత్తడంతో ఆనకట్టకు సందర్శకుల తాకిడి పెరిగింది. వారంతం కావడంతో శనివారం తెలుగు రాష్ట్రాలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున పర్యాటకులు తరలివచ్చారు. ఆనకట్ట వద్దకు చేరుకుని శ్రీశైలం జలాశయం రేడియల్ క్రస్ట్‌గేట్ల నుంచి పరుగులు తీస్తున్న కృష్ణమ్మ పరవళ్లను చూస్తూ ఉత్సాహంగా గడిపారు. దీంతో జలాశయం పరిసర మార్గాల్లో వాహనాలు బారులు తీరాయి. తొలుత శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకున్న భక్తులు, సందర్శకులు ఆ తర్వాత జలాశయం వద్దకు చేరుకుని కృష్ణమ్మ అందాలను వీక్షించారు. దీంతో ఆనకట్టకు ఇరువైపులా వాహనాలు భారీగా రావడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. లింగాల గట్టు ప్రాంతంలో చేపల విక్రయాలు చేస్తుండటంతో ట్రాఫిక్ మరింతగా పెరిగింది. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో చేపలు పట్టడంపై నిషేధం ఉన్నా.. లింగాల గట్టు ప్రాంతంలో అధికారులు పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చేపల విక్రయాలు నిషేధిస్తే ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందని వాహనదారులు, ప్రయాణికులు చెబుతున్నారు. ఎగువ ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో శ్రీశైలం జలాశయం 10 క్రస్ట్ గేట్ల ద్వారా 4,64,740 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం కుడి, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తూ 62,668 క్యూసెక్కుల నీటిని అదనంగా నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. ఎగువ పరివాహక ప్రాంతాలైన జూరాల, సుంకేసుల జలాశయాల నుంచి 4,81,246 క్యూసెక్కుల వరద నీరు శ్రీశైలం జలాశయానికి వస్తోంది. శ్రీశైలం జలాశయం నీటి మట్టం శనివారం మధ్యాహ్నం సమయానికి 882.80 అడుగులు, నీటి నిల్వ 203.490 టీఎంసీలుగా నమోదైంది. సహజంగానే వీకెండ్ రోజుల్లో శ్రీశైలం మహా పుణ్య క్షేత్రానికి వచ్చే భక్తులు.. ఇలా రద్దీ విపరీతంగా పెరిగింది. డ్యాం దగ్గర గేట్లు ఎత్తటంతో.. నీటి ప్రవాహాన్ని చూసేందుకు జనం ఎక్కడ పడితే అక్కడ తమ వాహనాలు ఆపేస్తుండటంతో.. శ్రీశైలం ఘాట్ రోడ్డుపై ట్రాఫిక్ జాం అయ్యింది. 10 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ట్రాఫిక్ పోలీసులు క్లియర్ చేస్తున్నా.. ఎప్పటికప్పుడు భారీగా వస్తున్న వాహనాలతో చాలా నిదానంగా ముందుకు కదిలాయి వాహనాలు. వ్యూ పాయింట్ నుంచి దోమల పెంట వరకు ఫుల్ ట్రాఫిక్ నెలకొంది. శ్రీశైలం ప్రాజెక్ట్ 10 గేట్లు ఎత్తడంతో డ్యామ్ చూసేందుకు పర్యాటకుల తాగిడి పెరిగింది. రెయినీ సీజన్ లో నల్లమల్ల అందాలను వీక్షించడానికి టూరిస్టులు క్యూ కడుతున్నారు. మెయిన్ రోడ్డు పక్కనే వాహనాలు నిలిపడంతో ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతుంది. ట్రాఫిక్ క్లియర్ చేసేందుకు శ్రీశైలం పోలీసులు అవస్థలు పడ్డారు.

## పాలేరు రిజర్వాయర్ నుంచి నీటి విడుదల

- ధరణి తప్పలను గుర్తించని బిఆర్ఎస్
- మంత్రి పొంగులేటి విమర్శలు



**ఖమ్మం, ప్రజానావ:** ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు రిజర్వాయర్ నుంచి నీటిని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విడుదల చేశారు. సొంత నియోజకవం-గ్మైన పాలేరు పాత కాలువకి నీటిని విడుదల చేయడం జరిగిం దని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఓడిపోవడానికి కారణం ధరణి అన్న సంగతి ఈరోజుకి కూడా వాళ్ళు తెలుసుకోకపోవడం దురదృష్టకరం అన్నా రు. అప్పటి పీసీసీ ప్రెసిడెంట్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూ టీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలోని మా ప్రభుత్వం రాగానే ధరణిని తీసుకెళ్లి బంగాళాఖాతంలో కలుపుతూ మని ఆనాడే చెప్పామన్నారు. నిన్న అసెంబ్లీలో ఈనాటి ప్రతి పక్షమైన బీఆర్ఎస్ నాయకులు మా ధరణి వల్ల కోటి మంది ఆనందంగా ఉన్నారని వారి సొంత డబ్బా కొట్టుకున్నారు అంటూ మండిపడ్డారు. దేశంలో ఉన్న 18 రాష్ట్రాల్లో రెవెన్యూ చట్టాలని క్షుణ్ణంగా పరిశీలించి.. వాటిలో ఉన్న మంచిని తీసుకొని ఒక కొత్త చట్టాన్ని తీసుకు రాబో తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడిం చారు. ఆనాటి ప్రభుత్వం లాగా కాకుండా ప్రజా అభిప్రా యాలతో మంచి చట్టాన్ని తీసుకు రాబోతున్నామని పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. ఆ చట్టం యొక్క వివరాలు పబ్లిక్ డోమెన్‌లో పొందుపరచడం జరుగుతుంది.. కవులు, కళాకారులు గ్రామాల్లో ఉన్న రైతులు ప్రతి ఒక్కరి సూచ నల మేరకు మంచిని తీసుకొని మంచి రెవెన్యూ చట్టాన్ని తయారు చేయబోతున్నామన్నారు. రైతాంగం ఆఫీసుల చుట్టూ చెప్పులు అరిగేలాగా తిరగకుండా ఈ పేదోడి ప్రభుత్వం రైతన్నలకి మంచి చట్టాన్ని ప్రవేశ పెడుతుందని అన్నారు.

## పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు

- ఇజ్రాయిల్‌లో భారతీయులు అప్రమత్తంగా ఉండాలి
- హెచ్చరికలు చేసిన భారత ప్రభుత్వం

**టెల్అవీవ్:** పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో పలు విమానయాన సంస్థలు తమ సర్వీసులను రద్దు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇజ్రాయెల్‌లో ఉన్న భారతీయ పౌరులకు మన రాయబార కార్యాలయం తాజా అడ్వైజరీ జారీ చేసింది. అప్రమత్తంగా ఉంటూ భద్రతా నియమాలను పాటించాల ని సూచించింది. భారత పౌరుల ప్రయాణాలకు సంబంధించి లెబనాన్‌లోని భారత రాయబార కార్యాలయం అడ్వైజరీ జారీచేసిన మరుసటి రోజు ఇజ్రాయెల్‌లోని కార్యాలయం మన పౌరులను అప్రమత్తం చేసింది. ఇజ్రాయెల్‌లో ఉన్న భారతీ-య పౌరులు జాగ్రత్తగా వ్యవహరించండి. దేశంలో అనవసరమైన ప్రయాణాలకు దూరంగా ఉండండి. సురక్షిత ప్రదేశాలకు దగ్గర్లో ఉండండి. పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నాం. మన దేశ పౌరుల భద్రతకు సంబంధించి ఇజ్రాయెల్ అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేస్తున్నాం అని ఇజ్రాయెల్‌లోని భారత రాయబార కార్యాలయం వెల్లడించింది. ఇంగ్లిష్, హిందీ, తెలుగు, కన్నడ భాషల్లోనూ అడ్వైజరీ జారీ చేసింది. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించాల్సిన నంబర్లను పోస్టు చేసింది. హమాస్ అగ్రనేత ఇస్మాయిల్ హనియా గత మంగళవారం ఇరాన్‌లో హత్యకు గురికావడం, మరోవైపు హమాస్ సైనిక విభాగాధిపతి మహమ్మద్ డెయిఫ్‌ను హతమార్చినట్లు ఇజ్రాయెల్ తాజాగా ప్రకటించింది. ఇక, లెబనాన్‌లోని హెజ్‌బొల్లా సీనియర్ మిలిటరీ కమాండర్ ఫాద్ షుక్ర్ ఇజ్రాయెల్ జరిపిన దాడిలో మృతిచెందినట్లు వెల్లడైంది. ఈ వరుస పరిణామాలతో పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. ఈ క్రమంలోనే ఎయిరిండియా కూడా ఇజ్రాయెల్‌కు విమాన సర్వీసులను నిలిపివేసింది.

## గత బీఆర్ఎస్‌ను తిట్టడానికే సరి

- ఏం చేస్తారో చెప్పలేక పోయిన సిఎం రేవంత్
- కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణరెడ్డి విమర్శలు



**హైదరాబాద్, ప్రజానావ:** బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తిట్టడం తప్ప ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏం చేస్తారో చెప్పటం లేదని కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణరెడ్డి విమర్శించారు. రేవంత్ రెడ్డి నేర్చుకోవాల్సిన అంశాలు చాలా ఉన్నాయని అన్నారు. బ్లాక్ టికెట్‌లు అమ్మే వారు కూడా మంచిగా మాట్లాడుతారని.. శాసనసభలో ఎమ్మెల్యేలు అసభ్యంగా మాట్లాడటం బాధాకరమని అన్నారు. తమ ప్రభుత్వంపై చాలా అప్పులున్నాయని ముఖ్యమంత్రి, మంత్రులు అన్నారని.. అలాంటప్పుడు లక్షన్నర కోట్లతో మూసీని ఎలా ప్రక్షాళన చేస్తారని ప్రశ్నించారు. మంత్రుల పేషీలో 20మందిని ఎందుకు నియమించు కుంటున్నారని నిలదీశారు. అసెంబ్లీలో సీఎం, మంత్రులు ఎవరికి తోచినట్లు వారు మాట్లాడుతుంటే ప్రధాన అంశాలపై స్పష్టత ఎలా వస్తుందని అడిగారు. రిటైర్మెంట్ అయిన వారిని ప్రధాన బాధ్యతల్లో నియమించుకుంటే వారికి వృత్తి పట్ల ఏం భయం ఉంటుందని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై సభలో ఏం చర్చించారో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ విధ్వంసం, పునర్నిర్మాణం అంటూనే కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని విమర్శించారు. జీహెచ్ఎంసీ పరిధిలో వచ్చే పైసలు హైదరాబాద్‌లోనే ఖర్చు చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఎన్ఆర్ఈజీఎస్ కేంద్ర నిధులతోనే సీసీ రోడ్లు నిర్మిస్తున్నారని గుర్తుచేశారు. కేంద్ర ప్రాజెక్టులు కళ్ల ముందు కనిపిస్తుంటే నిధులు ఇవ్వలేదని ఎలా అంటారని ప్రశ్నించారు.

## ఒకే రోజు 300 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్

### అనుమానంతో ఏసీబీ దాడులు

**సంగారెడ్డి, ప్రజానావ:** జిల్లా నుంచి ఇటీవల బదిలీ అయిన ఓ సబ్ రిజిస్ట్రార్ వెళ్తూ వెళ్తూ పెద్ద ఎత్తున అక్రమాలకు తెరలేపాడు. ఒకే రోజు ఏకంగా 300 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ చేశాడు. ఒకే రోజు అంత పెద్ద మొత్తంలో డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ కావడంతో అనుమానం వచ్చిన ఏసీబీ అధికారులు దర్యాప్తు చేయడంతో ఆ సబ్ రిజిస్ట్రార్ నిర్వాకం బయటపడింది. సంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో ఒకే రోజు పెద్ద మొత్తంలో డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ కావడంతో ఏసీబీ అధికారులు తాజాగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గురువారం నుంచి శుక్రవారం ఉదయం వరకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగిన డాక్యుమెంట్లు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీలు చేస్తున్న క్రమంలో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఓ అధికారి కిటికీలో నుంచి రూ.96వేల నగదును బయటకు విసిరి వేయడం కలకలం సృష్టించింది. సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో పనిచేస్తున్న ఇద్దరు అధికారులను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అలాగే అనుమానాస్పదంగా ఉన్న 64 డాక్యుమెంట్లను ఏసీబీ అధికారులు హైదరాబాద్‌కు తరలించినట్లు తెలుస్తోంది. అయితే జిల్లాలోని ఏసీబీ అధికారులకు తెలియకుండా హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయం నుంచి వచ్చిన ఏసీబీ అధికారుల బృందం ఈ తనిఖీలు నిర్వహించినట్లు సమాచారం.

## అసెంబ్లీలో కావాలనే రెచ్చగొట్టారు

### ఎమ్మెల్యే దానం నాగేందర్ వెల్లడి



**ఖైరతాబాద్, ప్రజానావ:** అసెంబ్లీలో తనను కావాలని భారాస ఎమ్మెల్యేలు టార్గెట్ చేశారని.. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ విమర్శించారు. హైదరాబాద్ ఆదర్శనగర్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. శాసనసభలో హైదరాబాద్ అభివృద్ధిపై తనకు మాట్లాడే అవకాశం వచ్చినప్పుడు... భారాస ఎమ్మెల్యేలు ఆటంకం కలిగించారన్నారు. బయటకు చెప్పలేని పదాలతో దూషించారని ఆరోపించారు. వారు మాట్లాడింది మైక్‌లో రికార్డు కాలేదని పేర్కొన్నారు. సీఎంను, తనను కించపరిచే విధంగా మాట్లాడటం వల్లే సహనం కోల్పోయి ఆ వ్యాఖ్యలు చేశానని తెలిపారు. 'నేను చేసిన వ్యాఖ్యలు హైదరాబాద్ వాడుక భాషలోవే... అవి ఎవరికైనా బాధ కలిగిస్తే క్షమాపణ చెబుతున్నా. అధికారం కోల్పోవడం వల్ల భారాస నేతలు ఆవేదనతో రెచ్చగొట్టే వాఖ్యలు చేస్తున్నారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి వారు సభను సజావుగా జరగకుండా అడ్డంకులు సృష్టించారు. గత పదేళ్లుగా ఏనాడూ నాలాంటి వారికి అసెంబ్లీలో మాట్లాడే అవకాశం రాలేదు. భారాస ఎమ్మెల్యేలు అభివృద్ధికి సహకరించి తమ పద్ధతిని మార్చుకోవాలి' దానం నాగేందర్ తెలిపారు.

## అసెంబ్లీలో బీఆర్ఎస్ గొంతు నొక్కారు

- చర్చలకు అవకాశం లేకుండా చేశారు
- కేసీఆర్‌ను తిట్టేందుకు సభను నడిపారు
- మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి విమర్శలు



**హైదరాబాద్, ప్రజానావ:** అసెంబ్లీలో బీఆర్ఎస్ గొంతు నొక్కారని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్‌ను తిట్టుడు.. గత ప్రభుత్వంపై ఆరోపణలతోనే సభ నడించిందని అన్నారు. అసెంబ్లీని కౌరవ సభలా నడిపించారని వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. కళ్లున్న కబోధి రేవంత్ రెడ్డి అని విమర్శించారు.జీరో అవర్ మొత్తం ఎత్తివేశారని, ప్రశ్నోత్తరాలు లేకుండా చేశారని విమర్శించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. సభలో చర్చలకు అవకాశం ఇవ్వలేదని.. ప్రజా సమస్యలపై మాట్లాడదామంటే మైకులు కట్టేశారని.. ఇదేంటని అడిగితే మార్షల్స్‌తో బయటకు తరలించారని మండిపడ్డారు. కేసీఆర్‌ను, బీఆర్ఎస్‌ను తిట్టడానికే అసెంబ్లీని వినియోగించు కున్నారని వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. ఏడు నెలల్లోనే రేవంత్ రెడ్డి వికృతరూపం బయటపడిందని విమర్శించారు. రేవంత్ రెడ్డిది ప్రజాపాలన కాదు.. నియంతృత్వ పాలన అని ఎద్దేవా చేశారు. ఇంత అధ్వాన్నంగా సభ ఎప్పుడూ జరగలేదని అక్బరుద్దీన్ కూడా అన్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్ మిత్రపక్షమని చెబుతున్న ఎంఐఎం కూడా కాంగ్రెస్ తీరును తప్పుబట్టిందని తెలిపారు. రేవంత్ సభా నాయకుడిగా కాకుండా అటవిక రాజులా వ్యవహరించారని అన్నారు. సీఎం ఇష్టారాజ్యంగా సభను తప్పుడు దోవ పట్టించారని విమర్శించారు. ఏ చర్చపై కూడా పూర్తిగా మాట్లాడనివ్వలేదని అన్నారు. హామీలను అమలు చేయడమే లక్ష్యంగా తాము మాట్లాడామని తెలిపారు. రాష్ట్ర బ్జడెట్‌లో ఆరు గ్యారంటీలు, 420 హామీల గురించి ఎక్కడా ప్రస్తావించలేదని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 8 నెలలైనా వంద రోజుల్లో అమలు చేస్తామన్న హామీలు నెరవేర్చలేదని విమర్శించారు. అసెంబ్లీ సాక్షిగా మహిళా ఎమ్మెల్యేలను అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అబద్దాలు చెప్పారని అన్నారు.తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారని వేముల ప్రశాంత్ రెడ్డి తెలిపారు. నోటిఫికేషన్ ఇవ్వకుండా ఎక్కడైనా ఉద్యోగాలు భర్తీ చేస్తారా అని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగులను ఎంపిక చేస్తే.. ఈ ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. ఒప్పందంలో వ్యవసాయ మోటార్లకు మినహాయింపు ఉందని అన్నారు. ఆ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి తొక్కిపెట్టి తప్పుదోవ పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అబద్దాల్లో రేవంత్ రెడ్డికి గిన్నిస్ బుక్ రికార్డు ఇవ్వాలని ఎద్దేవా చేశారు.

## మద్యం మత్తులో డ్రైవింగ్


### కారు ఢీకొని బాలుడు మృత్యువాత

**హైదరాబాద్, ప్రజానావ:** గోల్కొండ ఇబ్రహీంబాగ్‌లో కారు బీభత్సం సృష్టించింది. అతివేగంగా దూసుకొచ్చిన కారు ఓ బాలుడి ప్రాణాలు తీసింది. డిగ్రీ చదువుతున్న యువకుడు మద్యం మత్తులో ర్యాష్ డ్రైవింగ్ చేసి ఓ ప్రాణాన్ని బలితీసుకోగా మరో ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. గోల్కొండ ఇబ్రహీంబాగ్‌లో ఏడేళ్ల బాలుడు, తల్లిదండ్రులు ద్విచక్రవాహనం పై వెళ్తున్నారు. అయితే అదే సమయంలో సన్ సిటీ నుంచి ఇబ్రహీంబాగ్ వైపు శ్రీనాథ్ అనే యువకుడు తన కారులో వస్తున్నాడు. ఫుల్‌గా మద్యం సేవించిన యువకుడు రాంగ్ రూట్‌లో వెళ్లి అతివేగంగా ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టాడు. దీంతో బాలుడు సూర్య అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. చిన్నారి తల్లిదండ్రులకు తీవ్రగాయాలు అయ్యాయి. అయితే యువకుడు మద్యం సేవించాడని, కారులో సైతం మద్యం బాటిళ్లు ఉన్నట్లు స్థానికులు చెపుతున్నారు. సమాచారం అందుకున్న గోల్కొండ పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాద సమయంలో కారులో శ్రీనాథ్ ఒక్కడే ఉన్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం బాధితులను ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పంజాబ్ సీఎం ప్యారిస్ టూర్‌కు నిరాకరణ

### భద్రతా కారణాలతో తిరస్కరించిన విదేశాంగ శాఖ

**న్యూఢిల్లీ:** పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ పారిస్ పర్యటనకు బ్రేక్ పడిం ది. ఆయన పారిస్ వెళ్లేందుకు కేంద్ర విదేశాంగ శాఖ నిరాకరించింది. భద్రతా కారణాల రీత్యా ఆయనకు అనుమతి నిరాకరిస్తున్నట్టు ముఖ్యమంత్రి కార్యాలయానికి ఎంఈఏ సమాచారం పంపింది. డిప్లొమాటిక్ పాస్‌పోర్ట్ కలిగిన ముఖ్యమంత్రి మాన్ ఈనెల 4వ తేదీన భారత హాకీ టీమ్ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ కోసం 3 నుంచి 9వ తేదీ వరకూ పారిస్ టూర్‌కు ప్లాన్ చేశారు. ఈ నేపథ్యంలో ఆయనకు విదేశాంగ శాఖ అనుమతిని నిరాకరిస్తూ, జడ్ల ప్లస్ సెక్యూరిటీ కేటగిరిలో ఉన్నందున స్వల్ప వ్యవధిలో ఆయనకు ఆ స్థాయి భద్రత కల్పించడం సాధ్యం కాదని పేర్కొందని రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. పారిస్ ఒలంపిక్స్‌లో ఆస్ట్రేలియాపై భారత హాకీ టీమ్ రికార్డు స్థాయి గెలుపు సాధించింది. 52 ఏళ్ల తర్వాత ఆస్ట్రేలియాటీమ్‌పై భారత్ గెలవడం ఇదే మొదటిసారి. 3-2 తేడాతో ఇండియా ఓడించింది. గెలిచిన భారత్ టీమ్‌కు భగవంత్ మాన్ శుక్రవారం అభినందనలు తెలిపారు. యావద్దేశం మీ విజయాన్ని చూసి గర్విస్తోందని ఒక సందేశంలో ఆయన పేర్కొన్నారు.




# వీధి కుక్కలను పునరావాస కేంద్రాలకు తరలించండి

**• ఫిర్యాదుల స్వీకరణకు హెల్ప్‌లైన్ ఉండాలి • ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు**

**హైదరాబాద్, ప్రజానావ :** చిన్నపిల్లలు, వృద్ధులపై కుక్కల దాడులు పెరిగిపోయిన నేపథ్యంలో వాటి ని పునరావాస కేంద్రాలకు తరలించాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వం, జీహెచ్ఎంసీ, సంబంధిత స్థానిక సంస్థలకు ఆదేశాలు జారీచేసింది. యానిమల్ బర్త్ కంట్రోల్ (ఏబీసీ) రూల్స్ ప్రకారం కుక్కల జననాలను తగ్గించాల్సి ఉందని తెలిపింది. నగరం బయట పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేసింది. కుక్కల బెడదపై వచ్చే ఫిర్యాదులను స్వీకరించడానికి స్థానిక అథారిటీలు హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేయాలని పేర్కొంది. ఏబీసీ రూల్స్‌లోని 10, 11, 15, 16 నిబంధనలు అమలు చేసి అమలు నివేదికను సమర్పించాలని పేర్కొంది. కుక్కల దాడులపై పత్రికల్లో వచ్చిన కథనాలను సుమోటోగా స్వీకరించిన పిటిషన్‌తోపాటు ఇదే అంశంపై దాఖలైన పలు పిటిషన్లపై చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జె శ్రీనివాసరావు ధర్మాసనం శుక్రవారం మరోసారి విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. హైకోర్టు ఆదేశాల మేరకు యానిమల్ బర్త్ కంట్రోల్ ఇంప్లిమెంటేషన్ అండ్ మానిటరింగ్ కమిటీని జీవో 315 ద్వారా ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు.

# రాజన్న ఆలయానికి మీరేం తెచ్చారు?

- దేశ ప్రధాని హోదాలో మోడీ వచ్చి ఎలాంటి ప్రకటన చేయలేదు
- ప్రతి ఏడాది రూ.100 కోట్లు బడ్జెట్‌లో పెడుతానని కేసీఆర్ మోసం చేసిన్రు
- మా ప్రభుత్వం కొలువుదీరి సంవత్సరం కాకముందే రూ.50కోట్ల బడ్జెట్ పెట్టించా
- ముంపు గ్రామాల సమస్యలకు త్వరలో పరిష్కారం
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**వేములవాడ, ప్రజానావ:** గత పదేళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు వేములవాడ రాజన్న ఆలయానికి ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన వేములవాడ పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడవకముందే 2024-25 బడ్జెట్‌లో రాజన్న ఆలయానికి రూ.50 కోట్ల నిధులు పెట్టించానని చెప్పారు. దేశ ప్రధాని హోదాలో ఆలయానికి వచ్చిన నరేంద్ర మోడీ ఒక్క ప్రకటన చేయలేదని, పదేళ్లు అధికారం అనుభవించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాజన్న ఆలయానికి ఏటా రూ.100 కోట్లను బడ్జెట్‌లో పెడతామని చెప్పి మోసం చేశారని విమర్శించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో ఇప్పటికే వీటీడీఏపై మీటింగ్ పెట్టారని, ఏడాది కాకముందే అభివృద్ధి కోసం నిధులు కేటాయించారని గుర్తుచేశారు. గత మాజీ ఎమ్మెల్యే సోషల్ మీడియాలో ఇష్టమొచ్చినట్లు పోస్టులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతాంగానికి ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో ఎల్లంపల్లి రెండో దశ నిర్మాణం కోసం నిధులు వెచ్చించామని చెప్పారు. ఎక్కడా హంగు ఆర్భాటాలు చేయలేదని, రంగుల రంగుల బ్రోచర్లు విడుదల చేయలేదన్నారు. ఇప్పటికే రైతులకు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు హామీ నెరవేర్చామని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలు ఇచ్చినట్లు అమలుచేస్తే ప్రతిపక్షాలకు భయం వేస్తుందన్నారు. నేను కింది నుంచి వచ్చిన వాడినని, అర్థం చేసుకోవాలన్నారు. అందరికీ గౌరవం ఇస్తే వాళ్లు బుద్ధి చూపిస్తున్నారని విమర్శించారు. ఇటీవల ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నట్లు ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.



# పెండింగ్ దరఖాస్తులకు పరిష్కారం చూపాలి

**అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**

**రాజన్న సిరిసిల్ల, ప్రజానావ :** ధరణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహశీల్దార్లతో ఆయన సమీక్ష నిర్వహించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల వివరాలను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులను పరిష్కరిచడంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓ లు రమేష్, రాజేశ్వర్, అన్ని మండలాల తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ నవీన్ మిట్టల్**



**ఆసిఫాబాద్, ప్రజానావ :** ధరణి పోర్టల్ లో వివిధ భూ సమస్యల పరిష్కారం కొరకు అభ్యర్థులు చేసుకున్న దరఖాస్తుల ను నిబంధనల మేరకు పరిశీలించి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ నవీన్ మిట్టల్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, రాజస్వ మండల అధికారులు, తహసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భూ పరిపాలన ప్రధాన కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ రకాల వివాదాలను పరిష్కరించేందుకు ధరణి పోర్టల్ ద్వారా కృషి చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో భూ సమస్యలను పరిష్కారం కొరకు అభ్యర్థులు చేసుకున్న దరఖాస్తులను నిబంధనల మేరకు రెవెన్యూ రికార్డులతో సరి చూసి క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులతో కలిసి భౌతికంగా పరిశీలించి పూర్తి వివరాలు నివేదిక రూపొందించాలని, దరఖాస్తుదారు దరఖాస్తుతో పాటు సమర్పించిన దస్తావేజులు, ధ్రువపత్రాలను పరిశీలించి సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, ఆసిఫాబాద్, కాగజ్ నగర్ రాజస్వ మండల అధికారులు లోకేశ్వర్ రావు, కాసబోయిన సురేష్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పరిధిలో భూ సమస్యల కోసం ధరణి పోర్టల్ ద్వారా అందిన దరఖాస్తులను పరిష్కరించేందుకు సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలో తహసిల్దార్, ఆర్‌డిఓ, జిల్లా అదనపు కలెక్టర్ లాగిన్‌లలో మొత్తం 593 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, ఈ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి 10 రోజులలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కుటుంబ సభ్యుల వివాదాలకు సంబంధించి దరఖాస్తులు ఎక్కువగా ఉన్నాయని, వీటిపై క్షేత్రస్థాయిలో రెవెన్యూ సిబ్బందితో పరిశీలన చేయించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపా రు. సిసిఎల్ఎ నుండి తిరిగి వచ్చిన దరఖాస్తులను పునః పరిశీలించి పరిష్కరించే దిశగా సంబంధిత అధికారుల సమన్వ యంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో తహసిల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# 3 నెలల్లో ఎల్ఆర్ఎస్ ప్రక్రియ పూర్తి చేయాలి


**రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**ఆదిలాబాద్, ప్రజానావ :** లక్షలాది కుటుంబాలకు లబ్ధిచేకూర్చే లేఅవుట్ రెగ్యులరైజేషన్ (ఎల్ఆర్ఎస్) ప్రక్రియను వేగవంతం చేయాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జిల్లా కలెక్టర్ లను ఆదేశించారు. నిబంధనల ప్రకారం మాత్రమే భూముల క్రమబద్ధీకరణ జరగాలని, ఎలాంటి అక్రమాలకు తావులేకుండా ఎల్.ఆర్.ఎస్. ప్రక్రి యను మూడు నెలల్లో పూర్తి చేయాలని అన్నారు. ప్రభు త్వం మీద ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, మధ్య దళారుల ప్రమేయం లేకుండా సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియలో ముఖ్యంగా ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్. పై శనివారం జిల్లా కలెక్టర్‌లతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. భూపాలపల్లి జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి ఆ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆగస్టు 31 నుండి అక్టోబర్ 31, 2020 వరకు ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను ఆమోదించింది. ఈ సమయంలో 25.70 లక్షల దరఖాస్తులు వచ్చాయని, ఇందుకోసం, జిల్లాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకోవాలని, సిబ్బంది కొరత ఉంటే ఇతర శాఖల నుంచి డిప్యుటేషన్ పై తీసు కోవాలని, ప్రతిపాదనలు పంపిస్తే రెవెన్యూ శాఖ నుంచి సిబ్బందిని సర్దుబాటు చేస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ అభి గ్యాన్ మాలవీయ, పంచాయితీ అధికారి శ్రీలత, మున్సిపల్ కమిషనర్, తదితరులు పాల్గొన్నారు.



# లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**




**ఆసిఫాబాద్ ప్రజానావ :** లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం 2020 ద్వారా వచ్చిన దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం ఖమ్మం జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనం నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనం నుండి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పి. శ్రీనివాస్ రెడ్డి, హైదరాబాద్ నుండి రాష్ట్ర మున్సిపల్ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, భూ పరిపాలన కమిషనర్ నవీన్ మిట్టల్ ఇతర కార్యదర్శులతో కలిసి వేరువేరుగా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా పంచాయతీ అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా లేఅవుట్ ఇండ్ల స్థలాల క్రమబద్ధీకరణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం 2020 ద్వారా అందిన దరఖాస్తులను పరిశీలించి ప్రభుత్వ ఆదేశాల మేరకు నియమ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్, కాగజ్ నగర్ రాజస్వ మండల అధికారులు లోకేశ్వ ర్ రావు, కాసబోయిన సురేష్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్. 2020 లో లేఅవుట్ ఇండ్ల స్థలాల క్రమబద్ధీకరణ పథకం ద్వారా మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో వచ్చిన దరఖాస్తులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం రెవెన్యూ, మున్సిపాలిటీ, ఇరిగేషన్, పంచాయితీ రాజ్ శాఖల అధికారులతో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో దరఖాస్తుల పరిశీలన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్ భుజంగరావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గాంధీ చౌక్‌లో పోలీసుల స్పెషల్ డ్రైవ్



**ఆమనగల్లు :** ఆమనగల్లు మండల కేంద్రంలో సెల్ ఫోన్ దొంగతనాల ను అరికట్టడానికి ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నారు. ఈ మధ్యకాలంలో సెల్ ఫోన్లు పోతున్నాయని ఎక్కువగా ఫిర్యాదులు రావడంతో ఆమనగల్లు మండల కేంద్రంలో శుక్రవారం కూరగాయల సంత కావడంతో రద్దీ విపరీ తంగా ఉంటుంది. ఇదే అదనుగా సెల్ ఫోన్ దొంగత నాలు జరుగుతున్నాయని వీటిని అరికట్టడానికి మహా త్మా గాంధీచౌక్‌లో శుక్రవారం పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి తనిఖీలు చేశారు. అత్యంత రద్దీ ఉండే స్థ లాల్లో, బ్యాంకుల్లో, బస్టాండ్ లో, కూరగాయల మార్కె ట్లో, సినిమా హాల్లో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సూచించారు. అలాగే నెంబర్ ప్లేట్లు లే ని హెల్మెట్లు లేని వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు.




# ఏఎస్ఐ పేరుతో ఆన్‌లైన్ మోసం

**భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ ఠాణా నుంచి ఏఎస్సైని మాట్లాడుతున్నా కానిస్టేబుల్ భార్య పరిస్థితి విషమంగా ఉంది హెూంగా ర్డు ద్వారా రూ.90,000 డబ్బులు పంపిస్తున్నా, తొం దరగా మీరు నా ఖాతాకు ఆన్లైన్ ద్వారా డబ్బులు జమ చేయాలని' మీ సేవా నిర్వాహకుడికి ఫోన్ వచ్చింది.... నిజమే అనుకొని మీ సేవా నిర్వాహకుడు రూ.90 వేలను ఆన్ లైన్ ద్వారా డబ్బులు జమ చేశాడు. ఎంత సేపటికి హెూంగార్డు ద్వారా డబ్బులు అందకపోవడంతో మీ సేవా నిర్వాహకుడు చీర్ల తిరుపతి మహదేవ పూర్ ఠాణాకు వెళ్లి పోలీసులను అడిగా రు. దీంతో పోలీసులు ఇక్కడ ఏఎస్సై అసలు లేరని, మీకు ఎవరు ఫోన్ చేశారో..? మీరు ఎవరికి డబ్బులు పంపారో.. అనడంతో అవాక్క య్యాడు. విషయంపై పూర్తిగా ఆరా తీయగా ఏఎస్సై పేరుతో సైబర్ మోసగాడు ఎర వేసినట్లు గ్రహించాడు. ఈ ఘటనతో పోలీసులు కూడా ఆశ్చర్యపోయారు. వెంటనే సైబర్ క్రైం ఫోన్ నంబరు 1930కు సమాచారం అందించి ఫిర్యాదు చేశారు. విచారణ చేస్తున్నామని, కేసు నమోదు చేయనున్నట్లు ఎస్ఐ పవన్ వెల్లడించారు.



# చిరుత దాడిలో ఆవు మృతి

**చందుర్తి, ప్రజానావ:** రాజన్న సిరిసిల్ల చందుర్తి మండలం దేవునితండాలో శనివారం తెల్లవారుజామున చిరుత పులి అవుపై దాడి చేసి చంపేసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రైతు సరిలాల్‌కు చెందిన గేదెపై చిరుత దాడి చేసింది. తీవ్ర గాయాలపాలైన ఆవు అక్కడికక్కడే మృతి చెందింది. ఘటన స్థలానికి చేరుకున్న ఫారెస్ట్ వట్టిమల్ల ఎఫ్ఎస్ఓ అన్వర్ హుస్సేన్ విచారణ చేపట్టారు. దాడి చేసిందని అటవీ ప్రాణులకు హాని తలపెట్టొద్దని, వన్య ప్రాణి దాడిలో మృతి చెందిన పశువులకు ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం ఇప్పించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా బాధిత రైతును ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.



## పదవి లేకపోవడం వల్ల
# ఏమీ చేయలేకపోతున్నా

- టీడీపీ అధికారంలోకి వచ్చాక నాకు న్యాయం జరగలేదు..
- బుద్ధా వెంకన్న వ్యాఖ్యలు

**విజయవాడ, ప్రజానావ:** టీడీపీ నేత బుద్ధా వెంకన్న సంచలన వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తనకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని బర్త్ డే సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని తన కార్యాలయంలో బుద్ధా వెంకన్న భారీ కేక్ కట్‌చేశారు. అనంతరం చిన్నికి శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా బుద్ధా వెంకన్న మాట్లాడుతూ.. పదవి లేకపోవడం వల్ల ఏమీ చేయలేకపోతున్నా అని చెప్పారు. 2024లో చంద్రబాబుకు రక్తంతో అభిషేకం చేసినా తనకు టికెట్ రాలేదని బుద్ధా వెంకన్న తెలిపారు. పదవి లేకపోవడంతో ఎప్పుడు కార్యకర్తలకు న్యాయం చేయలేకపోతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. సీఐల బదిలీ విషయంలో తన మాట చెల్లలేదని చెప్పారు. సీఐల బదిలీ విషయంలో ఎమ్మెల్యేల మాటనే నెగ్గిందని.. వాళ్లు చెప్పిన వారికి పని జరిగిందని అన్నారు. ప్రస్తుతం తాను మాత్రం ఇతరులపై ఆధారపడి ఉండాల్సి వస్తుందని బాధపడ్డారు. వైసీపీ పాలనలో తాను అనేక పోరాటాలు చేశానని బుద్ధా వెంకన్న గుర్తుచేశారు. గత ప్రభుత్వంలో తనపై 37 కేసులు పెట్టారని చెప్పారు. తనతో పాటు కార్యకర్తలపై కూడా కేసులు పెట్టారని అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక తనకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యకర్తలకు న్యాయం చేయాలంటే ఎమ్మెల్యేగా ఉండాలని ఇప్పుడు అర్థమైందని అన్నారు. 2029లో ఎలాగైనా సరే పోరాటం చేసి ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకుంటానని ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో చంద్రబాబు, నారా లోకేశ్ గురించి కొడాలి నాని, పేర్ని నాని, వల్లభనేని వంశీలు ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే తానే స్పందించానని బుద్ధా వెంకన్న గుర్తుచేశారు. వల్లభనేని వంశీ చంద్రబాబును తిడితే తాను స్పందించి కౌంటరిస్తే గన్నవరంలో తనపై కేసులు పెట్టారని అన్నారు. చంద్రబాబు ఇంటిపై జోగి రమేశ్ దాడికి వెళ్లినప్పుడు కూడా తానే స్పందించానని చెప్పారు.

ఇప్పుడు ఎమ్మెల్యేగా పోటీ చేసిన వారందరూ అప్పుడు ఏమయ్యారని బుద్ధా వెంకన్న నిలదీశారు. ఇదంతా తాను వ్యతిరేకతతో కాదు ఆవేదనతో అడుగుతున్నానని స్పష్టం చేశారు. తన ఆవేదనను టీడీపీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లాలని ఎంపీ కేశినేని చిన్నిని విజ్ఞప్తి చేశారు.

---

## షణ్ముఖ వ్యూహం పథకాలను కూడా
# వెంటనే అమలు చేయాలి

**చంద్రబాబు, పవన్‌కు హరిరామ జోగయ్య లేఖ**

**అమరావతి, ప్రజానావ:** ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు కాపు బలిజ సంక్షేమ నాయకుడు చేగొండి హరిరామ జోగయ్య సంచలన లేఖ రాశారు. టీడీపీ సూపర్ సిక్స్ పథకాలతో పాటు జనసేన హామీ ఇచ్చిన షణ్ముఖ వ్యూహం పథకాలను కూడా వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు. సూపర్ సిక్స్ పథకాలతో పాటు షణ్ముఖ వ్యూహంలోని పథకాలు కూడా ప్రజలకు ఎంతగానో ఉపయోగకరమైనవని హరిరామ జోగయ్య అభిప్రాయపడ్డారు. వీటిని సూపర్ సిక్స్ పథకాలతోనే అమలు చేయాలని కూటమి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. జనసేన షణ్ముఖ వ్యూహం హామీల్లో ఒకటైన యువకులకు రూ.10 లక్షల వరకు రాయితీ ఇచ్చే సౌభాగ్య పథకం బృహత్తరమైనదని ఆయన పేర్కొన్నారు. సంపద చేకూర్చే ఈ పథకాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్‌చేశారు. ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చి దాదాపు రెండు నెలలు అవుతుంది. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి టీడీపీ ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తున్నారు. కానీ ఎన్నికల సమయంలో




జనసేన ఇచ్చిన షణ్ముఖ వ్యూహం హామీలను మాత్రం పక్కనపడేశారు. జనసేనాని పవన్ కల్యాణ్ సైతం దీని గురించి ఎక్కడా ప్రస్తావించడం లేదు. ఇలాంటి సమయంలో షణ్ముఖ వ్యూహం హామీలను హరిరామ జోగయ్య ప్రకటించడం సంచలనంగా మారింది.

---

## ఒకే కుటుంబంలో నలుగురు మృతి..
# చంద్రబాబు విచారం

**అమరావతి, ప్రజానావ:** నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం చిన్నవంగలి గ్రామంలో మట్టిమిద్దె కూలి ఒకే కుటుంబంలో నలుగురు మృతి చెందిన ఘటనపై సీఎం చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటన తీవ్ర ఆవేదనకు గురి చేసిందన్నారు. ఇంట్లో నిద్రిస్తున్న కుటుంబంపై అర్ధరాత్రి మట్టిమిద్దె కూలడంతో తల్లపురెడ్డి గురుశేఖర్తో పాటు ఆయన భార్య, ఇద్దరు పిల్లలు మృతి చెందారు. గురుశేఖర్ రెండో కుమార్తె ప్రసన్న ప్రొద్దుటూరులో పదో తరగతి చదువుతోంది. రాత్రికి రాత్రి కుటుంబంలో తల్లిదండ్రులు సహా తోబుట్టువులు చనిపోవడంతో ప్రసన్న అనాథ అయ్యింది. ఈ ఘటనపై సమాచారం తెప్పించుకున్న ముఖ్యమంత్రి.. ప్రసన్నకు అండగా ఉంటామన్నారు. ప్రభుత్వం తరఫున రూ.10లక్షల సాయం ప్రకటించారు. ప్రస్తుతం ప్రసన్న.. తన నాయనమ్మ నాగమ్మ సమక్షంలో ఉందని అధికారులు సీఎంకు వివరించారు. ప్రసన్న పేరుతో రూ.10లక్షలు డిపాజిట్ చేయడంతో పాటు, వృద్ధురాలైన నాగమ్మకు రూ.2లక్షలు సాయం



అందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు ఆ బాలికను కలిసి ధైర్యం చెప్పాలని సూచించారు. మరోవైపు పార్టీ పరంగా కూడా ప్రసన్నకు బాసటగా నిలుస్తామన్నారు. బాలిక సంరక్షణ, విద్య విషయంలో పార్టీ నుంచి కూడా అండగా ఉంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు.

---



## శ్రీశైలం జలాశయం నుంచి
# కొనసాగుతున్న నీటి విడుదల


**శ్రీశైలం, ప్రజానావ:** తెలంగాణలోని మహబూబ్‌నగర్ జిల్లా జూరాల, సుంకేశుల నుంచి శ్రీశైలం జలాశయానికి 4.54 లక్షల క్యూసెక్కుల వరద నీరు వస్తుంది. దీంతో జలాశయం 10 గేట్లను 20 అడుగుల వరకు ఎత్తి స్పిల్‌వే ద్వారా 4.64 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జలాశయం గరిష్ఠ నీటిమట్టం 885 అడుగులకు గాను ప్రస్తుతం 883.8 అడుగుల వరకు నీరు చేరింది. ప్రాజెక్టు సామర్థ్యం 215.8 టీఎంసీలకు గాను ప్రస్తుతం 204.7 టీఎంసీల వరకు నీరు నిలువు ఉందని అధికారులు వివరించారు. శ్రీశైలం కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాల్లో ముమ్మ రంగా విద్యుదుత్పత్తి చేసి 61, 761 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు విడుదల చేస్తున్నారు. దీంతో నాగార్జునసాగర్ జలాశయానికి వరద నీరు వచ్చి చేరుతుంది. ఈ ప్రాజెక్టుకు 4.19 లక్షల క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లోగా వస్తుండగా 34వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. నాగార్జునసాగర్ జలాశయం పూర్తి నీటిమట్టం 590 అడుగులకు గాను 558.6 అడుగులకు వరకు నీరు వచ్చి చేరింది. జలాశయం సామర్థ్యం 312.5 టీఎంసీలకు గాను 229.1 టీఎంసీల నీరు నిల్వ ఉందన్నారు.

---

## మోదీకి కనీసం
# చీమైనా కుట్టినట్లు లేదు

**బతికిస్తున్నారా.. చంపేయాలని చూస్తున్నారా..**
**కేంద్రంపై కాంగ్రెస్ ఏపీ అధ్యక్షురాలు షర్మిల ఫైర్**

**వైజాగ్, ప్రజానావ:** వైజాగ్ స్టీల్ ప్లాంట్‌పై కేంద్ర ప్రభుత్వం వైఖరిపై కాంగ్రెస్ ఏపీ అధ్యక్షురాలు నిప్పులు చెరిగారు. విశాఖ ఉక్కును ప్రేవేటీకరించమని చెప్పి దాన్ని బతికించారా? లేక నిధులు ఇవ్వకుండా చంపాలని చూస్తున్నారా? అని ప్రశ్నించారు. అమ్మ పెట్టదు అడుక్కు తిననివ్వదు అనే సామెతలా కేంద్ర తీరు ఉందని మండిపడ్డారు. ఆరు వేల కోట్ల అప్పుల్లో ఉన్నామని, ఉక్కు తయారీకి ముడిపదార్థాలు నిండుకున్నాయని, కొనేందుకు చిల్లగవ్వ కూడా లేదని, ఈ నెల జీతాలు కూడా ఇవ్వడం కష్టమేనని యాజమాన్యం చేతులెత్తేస్తుంటే.. మోదీకి కనీసం చీమైనా కుట్టినట్లు లేదని షర్మిల మండిపడ్డారు. పోనీ అప్పు తెద్దామా అంటే గ్యారంటీకి కూడా కనికరం లేదని అన్నారు. ఏపీ ఎంపీల మద్దతుతో మూడోసారి గద్దెనెక్కిన మోదీ.. ఆంధ్రుల తలమానికమైన విశాఖ ఉక్కుపై డబుల్ గేమ్ ఆడుతున్నారని షర్మిల విమర్శించారు. లేదు లేదు అంటూనే ఆయన దోస్తులకు విశాఖ ఉక్కును కట్టబెట్టే కుట్ర చేస్తున్నారని ఆరోపిచంఆరు. కుక్కను చంపాలంటే దానిపై పిచ్చిదనే ముద్ర వేసినట్లుగా.. విశాఖ స్టీల్‌కు ఒక్క రూపాయి సహాయం చేయకుండా వెంటిలేటర్ మీదకు నెట్టారని అన్నారు. నిధులు ఇవ్వకుండా సైలెంట్‌గా విశాఖ ఉక్కును నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. త్వరలోనే అదానీ, అంబానీ, జిందాల్ వంటి వాళ్లకు విశాఖ ఉక్కును కట్టబెట్టే ముహూర్తం కూడా ఫిక్స్ చేశారని పేర్కొన్నారు. ఏపీ బీజేపీ



నేతలను, కూటమిలో భాగస్వామ్యమైన టీడీపీ, జనసేన పార్టీలను హెచ్చరించారు. విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ లేకుంటే.. ప్లాంట్ బలోపేతంపై మీకు చిత్తశుద్ధి ఉంటే.. తక్షణం ఆర్థిక సాయం ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్‌కు కావాల్సిన ముడి పదార్థాలు వెంటనే సమకూర్చాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ప్లాంట్‌కు పునర్వైభవం తీసుకురావాలని డిమాండ్ చేశారు.

---

## అక్టోబర్ 4 నుంచి తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు

**తిరుమల, ప్రజానావ:** శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలకు రెండు నెలల సమయం ఉన్నందున.. 'అత్యంతవైభవంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేయాలని తితిదే అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి అధికారులను ఆదేశించారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల ఏర్పాటపై అన్నమయ్య భవన్లో అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఇంజినీరింగ్ పనులు. వాహనాల ఫిట్నెస్, లడ్డూల బఫర్ స్టాక్, అన్నప్రసాదం, దర్శనం, వసతి, కళా బృందాల కార్యక్రమాలు, ఉద్యానశాఖ, ట్రాన్స్పోర్ట్, కల్యాణ కట్ట, గోశాల, శ్రీవారి సేవకులు, విజిలెన్స్ విభాగం భద్రతా ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా.. అక్టోబరు 4న ధ్వాజారోహణం, 8న గరుడ సేవ, 9న స్వర్ణరథం, 11న రథోత్సవం, 12న చక్రస్నానం నిర్వహిస్తారు. వాహన సేవలు ప్రతిరోజూ ఉదయం 8గంటలకు, సాయంత్రం 7గంటలకు ప్రారంభమవుతాయి. సాధారణంగా గరుడ సేవ రోజున భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. అక్టోబరు 7న రాత్రి 11 గంటల నుంచి అక్టోబరు 8 అర్ధరాత్రి వరకు ద్విచక్ర వాహనాల రాకపోకలపై నిషేధం అమలు కానుంది. బ్రహ్మోత్సవాలు జరిగే సమయంలో ఆర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాలను రద్దు చేయనుంది.

## శ్రీశైలంలో వీరభద్రుడికి విశేష పూజలు

**శ్రీశైలం, ప్రజానావ:** జ్యోతిర్లింగ క్షేత్రం, శక్తిపీఠమైన శ్రీశైల దేవస్థానం క్షేత్రపాలకుడైన బయలువీరభద్రుడికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శరణు ఘోషలతో క్షేత్రం మారుమోగింది. అమావాస్య సందర్భంగా ప్రదోషకాలంలో వీర భద్రుడికి పంచామృతాలు, ఫలోదకాలు, పసుపు కుంకుమ, విభూది, గంధ జలాలు, బిల్వోదక సుగంధ ద్రవ్యాలు, శుద్ధ జలాలతో అభిషేకాలు, విశేష పుష్పార్చన, మహా నైవే ద్యం సమర్పించారు. లోక కల్యాణం కోసం ప్రతి మంగళ, అమావాస్య రోజుల్లో వీరభద్రుడికి అభిషేకం, విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. అంతకు ముందు కార్యక్రమం నిర్విఘనంగా సాగాలని మహాగణపతి పూజ నిర్వహించారు. ఇక ఆరుబయట ఆలయంలో దర్శనమిచ్చే వీరభద్రుడిని పూజిస్తే భూతప్రేత, పిశాచ, దుష్టగ్రహదోషాలు తొలిగి సర్వకార్యానుకూలతతో పాటు ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని పండితులు పేర్కొన్నారు. పరీక్షసేవ ద్వారా 17 మంది భక్తులు విశేష పూజ ల్లో పాల్గొన్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, పంజాబ్‌కు చెందిన భక్తులు పాల్గొన్నారు. ప్రతి నెలా వచ్చే అమావాస్య రోజుల్లో సేవాకర్తలు తమ గోత్రనామాలను srisailadevasthanam.org వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని ఆలయ ఈవో పెద్దిరాజు కోరారు. వివరాలకు దేవస్థానానికి చెందిన 8333901351 / 52 / 53 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

---



## శ్రీశైలం మల్లికార్జునస్వామిని దర్శించుకున్న నారా భువనేశ్వరి

**శ్రీశైలం, ప్రజానావ:** ఏపీ సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి శనివారం నంద్యాల జిల్లా శ్రీశైలం మహాక్షేత్రాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మల్లికార్జునస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భువనేశ్వరికి ఆలయ మర్యాదలతో ఈవో పెద్దిరాజు, అర్చకులు ఘనస్వాగతం పలికారు. స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమర్చాన పూజలు చేశారు. అనంతరం అర్చకులు వేదాశీర్వాదం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆమె వెంట టీడీపీ నాయకులు, అధికారులు ఉన్నారు.

---



## వైసీపీ కార్యకర్తలను
# జైల్లో పెడుతున్నారు

- శునకానందం పొందుతున్న టీడీపీ నాయకులు : మాజీ మంత్రి పేర్నినాని

**అమరావతి, ప్రజానావ:** ఏపీలో వైసీపీ నాయకులపై అక్రమ కేసులు, తప్పుడు ఆరోపణలు చేస్తూ టీడీపీ నాయకులు శునకానందం పొందుతున్నారని మాజీ మంత్రి, వైసీపీ నాయకుడు పేర్నినాని ఆరోపించారు. కూటమి చేస్తున్న మోసాలను ప్రజలకు చేరవేసేందుకు ప్రజా పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. నూజివీడు జైలులో ఉన్న వైసీపీ కార్యకర్తలను శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ కార్యకర్తలను, నాయకులను లక్ష్యంగా చేసుకుని పాత కేసులను తిరగదోడి అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజల బాగోగులను పట్టించుకోకుండా వైసీపీ కార్యకర్తలను జైల్లో పెడుతు న్నారని ఆరోపించారు. అమరావతి, అభివృద్ధి, సంపద సృష్టి అంటూ కాకమ్మ కబుర్లు చెబుతూ తెరచాటున మట్టి, ఇసుక దోపిడి, లేఅవుట్ల పేరుతో దోపిడి చేస్తున్నారని విమర్శిం ఓచారు. వల్లభనేని వంశీపై అన్యా యంగా కేసు పెట్టారని ఆరోపించారు. అతడిని అరెస్టు చేయకముందే తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు.

# రాజమౌళి.. లెజెండ్ డైరెక్టర్

## ప్రముఖుల అభినందనలు




రాజమౌళి వ్యక్తిగత, సినీ కెరీర్‌పై ఇటీవల దిగ్గజ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ 'మోడ్రన్ మాస్టర్స్'టైటిల్‌తో ఓ డాక్యుమెంటరీ తెరకెక్కించిన సంగతి తెలిసిందే. రాఘవ్ ఖన్నా దీనిని రూపొందించారు. ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. ఇందులో రాజమౌళి వ్యక్తిగత జీవితాన్ని, సినిమాల రూపకల్పన వెనుక జరిగిన మేకింగ్ విషయాలను చూపించారు. రాజమౌళితోపాటు వారి ఫ్యామిలీ మెంబర్స్, హీరోలైన ప్రభాస్, ఎన్టీఆర్, రామ్ చరణ్, రానాలతో జక్కన్నతో వర్క్ ఎక్స్ పీరియన్స్‌ను చూపించారు. 'మగధీర' గురించి రామ్ చరణ్, తన స్టూడెంట్ నెం.1, సింహాద్రి గురించి ఎన్టీఆర్ ఆసక్తికరమైన సంగతులు చెప్పుకొచ్చారు. సినిమాల పరంగా రాజమౌళి ఫ్యామిలీ బ్యాగ్రౌండ్.. దర్శకుడిగా అతని కెరీర్ ఎలా ప్రారం భమైందనేది మొదలు సినిమాలకు ఏ ఫిల్మ్ బై ఎస్. ఎస్. రాజమౌళి అనే ట్యాగ్‌లైన్ పెట్టే స్థాయి వరకు ఎలా ఎదిగారనే విషయాలను రాజమౌళి చెప్పుకొచ్చారు. అలానే రాజమౌళి తనను ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చిన 'బాహుబలి' సినిమా, అందులోని పాత్రల గురించి మాట్లాడారు. కట్టప్ప క్యారెక్టర్‌ను తక్కువగా చూపించడం వంటి విషయాలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. అన్నింటిని మించి 'సింహాద్రి' సినిమా చూసి చిరంజీవి రాజమౌళి దర్శకత్వ ప్రతిభకు థ్రిల్ అయ్యారని రామ్ చరణ్ చెప్పటం హాట్ టాపిక్ అయింది. అలాగే రాజమౌళితో వర్క్ చూశాక ఆయన సినిమాలో చేసేందుకు ఎంత పెద్ద హాలీవుడ్ నటుడైనా కాదనలేరని.. అంత గౌరవం రాజమౌళి పొందారని జేమ్స్ కెమెరూన్ కామెంట్స్ చేశారు. జో రుస్సో మాట్లాడుతూ 'ఆర్ఆర్ఆర్' సినిమాను చూసి సినీ ప్రపంచం విస్తుపోయిందని, దర్శకుడిగా రాజమౌళి పొటెన్షియల్ ప్రపంచ వ్యాప్తంగా తెలిసిందన్నారు. హాలీవుడ్ నిర్మాతలు రాజమౌళితో సినిమాలు చేసేందుకు ముందుకొచ్చారాని, కానీ రాజమౌళి హాలీవుడ్‌కు వస్తారా? లేక ఇలానే తన వర్క్‌ను కంటిన్యూ చేస్తారా అనేది ఆయన ఇష్టమని రూసో అన్నారు.



# సోషల్ మీడియా ట్రోల్స్ పట్టించుకోను


## మనసులో మాట చెప్పిన బ్యూటీ జాన్వీ

తనపై ప్రముఖ సోషల్ మీడియా వెబ్‌సైట్ రెడిట్‌లో వచ్చే ట్రోల్స్ గురించి తన సోదరి చెప్పేవరకు తెలియదని బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ అన్నారు. తాజా చిత్రం 'ఉలఝ్' ప్రమోషన్‌లో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో వీటిపై స్పందించారు. 'నాకు సోషల్ మీడియా అంటే భయం. దానికి దూరంగా ఉంటాను. 'రెడిట్‌లో చాలా మంది నిన్ను ట్రోల్ చేస్తున్నారు అక్క' అని ఖుషీ చెప్పే వరకు నాకు తెలియదు. వాటిని చూశాక ఎలా స్పందించాలో అర్థంకాలేదు. అందులో దారుణమైన ట్రోల్స్ కూడా ఉన్నాయి. వాటిని నేను పట్టించుకోను' అని చెప్పారు.గతంలోనూ జాన్వీ ఆన్‌లైన్ వేదికగా స్టార్ కిడ్స్ ఎదుర్కొంటున్న విమర్శలపై పలుసార్లు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'సామాజిక మాధ్యమాల్లో వచ్చే విమర్శలను సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదు. ఎందుకంటే, సోషల్‌మీడియా కల్చర్ అది. నువ్వు పబ్లిక్ ఫిగర్ అయినా, కాకపోయినా ఇలాంటివి నిరంతరం జరుగుతూనే ఉంటాయి. ఆ కామెంట్స్‌కు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం లేదు. ఒక విషయంలో ఈరోజు పొగిడిన వాళ్లే.. రేపు తిడతారు. మనకు తెలియని వాళ్లు ఏదో అన్నారని ఇంట్లో కూర్చొని ఏడవడం ఎందుకు' అని అన్నారు. ప్రస్తుతం ఈ బ్యూటీ 'ఉలఝ్' ప్రమోషన్‌లో బిజీగా ఉన్నారు. జాతీయ అవార్డు గ్రహీత సుధాంశు సరియా తెరకెక్కించారు. జాన్వీ ఇందులో ఇండియన్ ఫారిన్ సర్వీస్ అధికారిణిగా కనిపించనుంది. ఈ పొలిటికల్ థ్రిల్లర్‌లో గుల్షన్ దేవయ్య, రాజేశ్ థైలాంగ్ ముఖ్య పాత్రలు పోషించారు.



# చందమామ చీర కడితే ఈ వయ్యారిలానే ఉంటుంది..

ఐశ్వర్య లక్ష్మి మలయాళం, తమిళ చిత్రాలలో ప్రధానంగా నటిస్తుంది. తెలుగులో కూడా రెండు ల్లో చేసింది ఈ వయ్యారి. ఆమె ఒక ఫిలింఫేర్ సౌత్ అవార్డు, ఒక కేరళ ఫిల్మ్ క్రిటిక్స్ అసోసియేషన్ అవార్డు, మూడు అవార్డులను గెలుచుకుంది. ఈమె నటనకి ఫిదా కానీ ప్రేక్షకులు ఉండరు. తాజాగా ఇన్‌స్టాగ్రామ్ లో తన ఫోటోలు షేర్ చేసింది. వీటిని చూసిన ఈ బ్యూటీ అభిమానులు వావ్ అంటూ కామెంట్స్ పెడుతున్నారు. 6 సెప్టెంబర్ 1991న దేవతల భూమి కేరళ రాష్ట్ర రాజధాని, అనంత పద్మనాధుని నగరం త్రివేంద్రం (తిరువనంతపురం)లో ఓ హిందూ కుటుంబంలో జన్మించింది జన్మించింది అందాల తార ఐశ్వర్య లక్ష్మి. త్రివేంద్రంలోతన పాఠశాల విద్యను హోలీ ఏంజెల్స్ కాన్వెంట్, త్రిస్సూర్‌లోని సేక్రెడ్ హార్ట్ కాన్వెంట్ గర్ల్స్ హయ్యర్ సెకండరీ స్కూల్‌లో చదువుకుంది. ఎర్నాకులంలోని శ్రీ నారాయణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నుంచి డిగ్రీ పట్టా పొందింది. అక్కడే తన ఇంటర్న్‌షిప్ కూడా పూర్తి చేసింది. మోడలింగ్ లో తన కెరీర్ మొదలుపెట్టింది. ఫ్లవర్ వరల్డ్, సాల్ట్ స్టూడియో, వనిత, లైఫ్ వంటి మ్యాగజైన్‌ల కవర్‌లపై కనిపించింది. చెమ్మనూర్ జ్యువెలర్స్, కరికినేత్ సిల్క్స్, లా బ్రెండా, ఎజ్వా బోటిక్, అక్షయ జ్యువెల్స్, శ్రీ లక్ష్మి జ్యువెలరీ మొదలైన బ్రాండ్‌లకు మోడల్‌గా పనిచేసింది. మలయాళీ ఫ్యామిలీ డ్రామా నందుకలుడే నత్తిల్ ఒరిదవేలాలో ప్రముఖ పాత్రతో చలనచిత్ర అరంగేట్రం చేసింది. తర్వాత మరి కొన్ని మలయాళీ చిత్రాలు చేసింది. మాయానది, వరతన్, బ్రదర్స్ డే, అర్చన 31 నాటౌట్, క్రిస్టోఫర్, కింగ్ ఆఫ్ కోత వంటి చిత్రాల్లో నటించింది. 2019లో యాక్షన్ అనే తో తొలిసారి తమిళంలో నటించింది. తర్వాత జగమే తంధిరమ్, పుతం పుదు కాళై విదియాధా, గార్గి, కెప్టెన్, పొన్నియిన్ సెల్వన్: పార్ట్ 1 అండ్ పార్ట్ 2 వంటి చిత్రాల్లో నటించింది. ప్రస్తుతం థగ్ లైఫ్ చిత్రంలో నటిస్తుంది. 2022లో సత్యదేవ్ హీరోగా తెరకెక్కిన గాడ్సే తో టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయింది. అదే ఏడాది అమ్ము అనే చిత్రంలో ప్రధానపాత్రలో ఆకట్టుకుంది. తరవాత మరో తెలుగు లో కనిపించలేదు ఈ భామ.



# హిమాచల్‌లో కుంభవృష్టి విలయం


## ఒక్క ఇల్లును మిగిల్చి.. గ్రామాన్ని తుడిచిపెట్టిన వరద

**సిమ్లా:** హిమాచల్ ప్రదేశ్‌లో కుంభ వృష్టి కారణంగా మెరుపు వరదలు పోటెత్తడంతో.. సిమ్లా జిల్లా రాంపూర్ ప్రాంతంలోని సమేజ్ ఖాడ్ తీవ్ర విషాదంలో మునిగిపోయింది. గ్రామంలో ఒక్క ఇల్లు తప్ప అంతా ధ్వంసమైంది. ఆ దుర్ఘటన నుంచి బయటపడిన అనితాదేవీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ జాతీయ మీడియాతో మాట్లాడుతూ తమ భయానక అనుభవాన్ని పంచుకున్నారు. ఆ విలయం సంభవించినప్పుడు మేమంతా నిద్రలో ఉన్నాం. ఒక్కసారిగా వినిపించిన పెద్దశబ్దంతో మా ఇల్లు దద్దరిల్లింది. ఏం జరిగిందో చూసేందుకు మేం బయటకువచ్చాం. తర్వాత చూస్తే అంతా నీరే. ఊరంతా కొట్టుకు పోయింది. అది చూసి మేం వణికిపోయాం. భయంతో మేమంతా భగవతి కాళీమాతా ఆలయం వద్దకు పారిపోయి, తల దాచుకున్నాం. ఈ వినాశనంలో మా ఇల్లు ఒక్కటే మిగిలింది. నా కళ్ల ముందే అంతా కొట్టుకుపోయింది. ఇప్పుడు ఇక్కడ ఎలా, ఎవరితో ఉండాలో తెలియదని అనిత తీవ్ర ఉద్వేగానికి గురయ్యారు. అదే గ్రామానికి చెందిన బఖ్షి రామ్‌కు ఈ విలయం తీరనినష్టాన్ని మిగిల్చింది. ఆమె 14 మంది కుటుంబ సభ్యులను కోల్పోయింది. వారంతా ఈ వరదల్లో కొట్టుకుపోయారు. తెల్లవారుజామున నాకు ఈ విషయం తెలిసింది. నేనప్పుడు రాంపూర్‌లో ఉండటంతో ప్రాణాలతో ఉన్నాను. వెంటనే నేను ఇంటికి వచ్చి చూస్తే ఏమీ మిగల్లేదని చెప్పారు. తనవాళ్లు ఎవరైనా సజీవంగా ఉంటారేమోనని, ఆమె వెతుకుతున్న తీరుతో అక్కడున్నవారి క ళ్లు చెమర్చుతున్నాయి. గల్లంతైన వారికోసం ముమ్మర గాలింపుచర్యలు చేపడుతున్నట్లు అధికారులు వెల్లడించారు. వారి జాడను కనిపెట్టేందుకు డ్రోన్లను సైతం మోహరించినట్లు చెప్పారు. ఇప్పటి వరకు 8 మృతదేహాలను స్వాధీనం చేసుకోగా.. 50 మందికి పైగా గ్రామస్థుల ఆచూకీ తెలియాల్సిఉంది. డిస్ట్రిక్ట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ ఉన్నతాధికారి డీసీ రాణా మాట్లాడుతూ.. 60కి పైగా ఇళ్లు కొట్టుకుపోయాయని తెలిపారు. సమేజ్ ఖాడ్ నుంచి రాకపోకలు సాగించే రోడ్డు మొత్తం ధ్వంసమైందని, పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇదిలాఉంటే.. ఉత్తరాదిని వరుణుడు వణికిస్తున్నాడు. ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్‌కు చేరుకొనే మార్గంలో యాత్రికులు చిక్కుకుపోవడంతో వారిని ఆదుకొనే చర్యల్లో భారత వాయుసేన హెలికాప్టర్లు కూడా పాల్గొంటున్నాయి. ప్రస్తుతానికి యాత్రను తాత్కాలికంగా నిలిపివేశారు. దెబ్బతిన్న మార్గాన్ని పునరుద్ధరించేవరకు యాత్రికులు నిరీక్షించాలని జిల్లా యంత్రాంగం సూచించింది.

# వయనాడు సహాయకచర్యల్లో అద్భుతం

- కొండలో చిక్కుకున్న గిరిజన కుటుంబం గుర్తింపు
- అతి కష్టం మీద కిందకు తీసుకుని వచ్చిన అటవీ బృందం
- బృందాన్ని అభినందించిన కేరళ సీఎం విజయ్





**వయనాడ్:** కేరళలోని వయనాడ్‌లో కొండచరి యలు విరిగిపడిన ఘటనలో ఓ వైపు మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. అదే సమయంలో సహాయకచర్యల్లో సిబ్బంది నిరంతరాయంగా శ్రమిస్తోంది. ఈ క్రమంలో గిరిజన కుటుంబాన్ని కాపాడిన తీరు ఇప్పుడు సర్వత్రా ప్రశంసలు అందుకుంటోంది. విపత్తులో కొండ చరియలు విరిగిపడటంతో గ్రామాల ఆనవాళ్లు లేకుండా పోయాయి. వందల ఇళ్లు నేలమట్టమయ్యాయి. వందల మంది బురద మట్టిలో కూరుకుపోయారు. విపత్తు నిర్వహణ బృందాలు, సైనికులు నేటికీ సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. కాగా కల్పేట ఫారెస్ట్ ఆఫీసర్ కె.హాషిస్ నేతృత్వంలోని రెస్క్యూ బృందం తమ ప్రాణాలకు తెగించి ఓ గిరిజన కుటుంబాన్ని రక్షించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అధికారులు తెలిపిన వివరాల మేరకు... ఇంకా అక్కడక్కడ కొండ చరియలు విరిగిపడుతున్నా సహాయక బృందం సహాయక చర్యలు కొనసాగిస్తోంది. ఈ సమయంలో అటవీ ప్రాంతంలో ఉన్న లోయకు ఎదురుగా ఉన్న కొండపై ఓ గిరిజన కుటుంబం చిక్కుకొని ఉండడాన్ని బృందం గమనించింది. వారిని ఎలాగైనా కాపాడాలనే ఉద్దేశంతో నాలుగున్నర గంటల పాటు శ్రమించి తాళ్ల సహాయంతో కొండపైకి చేరుకున్నారు. అక్కడ పనియా తెగకు చెందిన ఓ గిరిజన కుటుంబం గుహలో చిక్కుకొని ఉండగా వారిని రక్షించారు. కాగా వారు కొద్దిరోజులుగా ఆహారం తీసుకోకపోవడంతో నలుగురు చిన్నారులు, వారి తల్లిదండ్రులు నీరసించి పోయి ఉన్నారని రెస్క్యూ అధికారి తెలిపారు. దీంతో తమ వద్ద ఉన్న ఆహారాన్ని వారికి తినిపించామన్నారు. తమతో రావాల్సిందిగా వారిని కోరగా ఆ కుటుంబం నిరాకరించిందని, సురక్షిత ప్రాంతానికి తరలిస్తామని ఎంతో బతిమాలగా వారి తండ్రి ఒప్పుకున్నారని తెలిపారు. పిల్లలు ఇద్దరినీ తమ శరీరాలకు కట్టుకొని తాళ్ల సహాయంతో గిరిజన కుటుంబాన్ని కొండపై నుంచి సురక్షితంగా కిందకు తీసుకువచ్చామని ఆయన వెల్లడించారు. అనంతరం వారిని అత్తమాల యాంటీ-పోచింగ్ కార్యాలయానికి తరలించినట్లుగా పేర్కొన్నారు.

ప్రస్తుతం వారు అక్కడ సురక్షితంగా ఉన్నారన్నారు. వర్షాలు తీవ్రరూపం దాల్చ డంతో అటవీశాఖ వాయనాడ్‌లోని అటవీ ప్రాంతాల్లో ఉన్న గిరిజన తెగలకు చెందిన చాలామందిని సురక్షిత ప్రాంతాలకు తరలించింది. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయని అధికారులు వెల్లడించారు. రెస్క్యూ బృందం తమ ప్రాణాలకు తెగించి ఓ కుటుంబాన్ని కాపాడిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మార డంతో కేరళ సీఎం పినరయి విజయన్ స్పందించారు. సహాయక బృందాన్ని కొనియాడారు.

వయనాడ్‌లో నెలకొ న్న బీభత్సంలో అటవీ అధికారులు, రెస్క్యూ బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. రెస్క్యూ బృందం 8 గంటల పాటు శ్రమించి, ప్రాణాలకు తెగించి ఓ మారుమూల గిరిజన కుటుంబంలోని ఆరుగురి ప్రాణాలను కాపా డింది. ఈ విషాద సమయంలో సహాయక బృందాలు అందిస్తున్న తోడ్పాటు వారిలోని గొప్పతనాన్ని తెలియ జేస్తోంది. మనం ఇలా ఐక్యంగా ఉంటూ ధైర్యంగా కష్టాలను ఎదుర్కొందాం.. పునర్నిర్మించుకుందాం అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు.



# వయనాడ్ సహాయక చర్యలకు హీరో మోహన్ లాల్

## ఆర్మీ కల్నల్ హోదాలో పాల్గొన్న స్టార్

**వయనాడ్:** వయనాడ్ ప్రమాద బాధితులకు సాయం చేసేందుకు హీరో మోహన్‌లాల్ స్వయంగా ముందుకొచ్చారు. శనివారం ఆయన టెరిటోరియల్ ఆర్మీ బేస్ క్యాంపునకు చేరుకున్నారు. టెరిటోరియల్ ఆర్మీలో లెఫ్టినెంట్ కల్నల్‌గా ఉన్న మోహన్‌లాల్.. విపత్తు ప్రాంతాన్ని సందర్శించి సైనికులతో సమావేశం కానున్నారు. కోజికోడ్ నుంచి రోడ్ మార్గంలో వయనాడ్‌కు వెళ్లి ఆర్మీ అధికారులతో చర్చలు జరిపారు. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాలో షేర్ అవుతున్నాయి. వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన ఘటనలో ఎంతోమంది మృతిచెందడం యావత్ దేశాన్ని కలచివేస్తోంది. ఈ క్రమంలో బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వంతో పాటు దేశవ్యాప్తంగా పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు ముందుకువస్తున్నారు. ఇప్పటికే పలువురు నటులు సీఎం రిలీఫ్ ఫండ్‌కు భారీ విరాళాలు ఇచ్చారు. తాజాగా కమల్‌హాసన్ రూ. 25లక్షలు విరాళం అందించారు. మరోవైపు ఆచూకీ గల్లంతైనవారిని గుర్తించడానికి సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఎక్కడెక్కడ ఎవరు చిక్కుకుపోయారో తెలుసుకునేందుకు డ్రోన్లు, రాడార్లు, మొబైల్ ఫోన్ల సిగ్నళ్ల ద్వారా ముమ్మర ప్రయత్నం కొనసాగుతోంది. ఇంకా వందలమంది ఆచూకీ లభ్యం కావాల్సి ఉంది.



# సీఎం రేవంత్‌తో ఆనంద్ మహీంద్రా భేటీ

**ఖైరతాబాద్, ప్రజానావ:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో మహీంద్ర గ్రూపు చైర్మన్ ఆనంద మహీంద్ర సమావేశమయ్యారు. తెలంగాణలో కొత్తగా ఏర్పాటు చేయబోయే స్కిల్ యూనివర్శిటీలో ఆటోమేటివ్ విభాగాన్ని తీసుకోనున్నట్టు ఆయన తెలియజేశారు. జూబ్లీహిల్స్‌లో సీఎం నివాసంలో ఈ సమావేశం జరిగింది. రాష్ట్రంలో పెట్టుబడుల విషయంపై కూడా ఇద్దరి మధ్య చర్చలు జరిగాయి. స్కిల్ వర్‌ఇసటిలో భాగం కానున్నట్లు ఆనంద్ మహీంద్రా తెలిపారు.

# తెలంగాణలో పలువురు ఐఏఎస్‌ల బదిలీ


## ఎస్సీ డెవలప్‌మెంట్ కమిషనర్‌గా టీకే శ్రీదేవి

**ఖైరతాబాద్, ప్రజానావ:** తెలంగాణలో మరోసారి పలువురు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఎనిమిది మందిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వికాస్ రాజ్‌కు ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. ఆయనను రవాణా, హౌసింగ్ జనరల్ అడ్మినిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శిగా నియమించింది. స్మార్ట్ గవర్నెన్స్‌తోపాటు కేంద్రంతో కోఆర్డినేషన్ బాధ్యత ఇచ్చారు. కమర్షియల్ ట్యాక్స్ శాఖ కమిషనర్‌గా ఉన్న శ్రీదేవిని షెడ్యూల్డ్ క్యాస్ట్ డెవలప్‌మెంట్ కమిషనర్‌గా బదిలీ చేసింది. సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వీకి వాణిజ్య శాఖకు సంబంధించి అదనపు బాధ్యతలు అప్పగించారు. రెవెన్యూ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ జాయింట్ సెక్రటరీగా హరీష్‌ను నియమించింది. ప్రస్తుతం ఈయన ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్‌లో జాయింట్ సెక్రటరీగా ఉన్నారు. ఉదయ్ కుమార్‌ను మార్కెటింగ్ శాఖకు మార్చారు. ప్రియాంకను మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ డిప్యూటీ సెక్రటరీగా మార్చారు. ఈమె ఇప్పటి వరకు సూర్యపేట అడిషనల్ కలెక్టర్‌గా ఉన్నారు. చంద్రశేఖర రెడ్డిని హాకా ఎండీగా బదిలీ చేశారు. ఇప్పుడు ఆయన సహకార శాఖలో జాయింట్ రిజిస్ట్రార్‌గా ఉన్నారు. శ్రీనివాస్ రెడ్డిని మార్క్‌ఫెడ్ ఎండీగా బదిలీ చేశారు. ఇప్పుడు ఈయన వరంగల్ వాణిజ్య పన్నుల విభాగం కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

# అధ్యక్ష అభ్యర్థుల మధ్య చర్చ

## కమలతో చర్చకు సిద్ధమన్న ట్రంప్





**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో అధికార డెమోక్రటిక్ పార్టీ తరఫున కమలా హారి స్ అభ్యర్థిత్వం ఖరారైంది. ఈ నేపథ్యంలో ఆమె తో ముఖాముఖి చర్చ జరిపేందుకు రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సిద్ధమయ్యారు. ఈ మేరకు ఫాక్స్‌న్యూస్ ఆఫర్‌ను ఆయన అంగీకరించారు. ఈవిషయాన్ని ట్రంప్ తన ట్రూత్ సోషల్ మీడియా ఖాతాలో తాజాగా వెల్లడించారు. వచ్చే నెలలో వీరి మధ్య డిబేట్ జరగనుంది. సెప్టెంబరు 4న ఫాక్స్ న్యూస్ నిర్వహించే ఈవెంట్‌లో కమలా హారిస్ తో డిబేట్ జరిపేందుకు అంగీకరించా. వాస్తవానికి ఇదే తేదీన ఏబీసీ ఛానల్‌లో జో బైడెన్‌తో నేను ముఖాముఖి చర్చలో పాల్గొనాల్సింది. అధ్యక్ష రేసు నుంచి ఆయన వైదొలగడంతో ఆ డిబేట్ రద్దయ్యింది. ఫాక్స్‌న్యూస్ డిబేట్ పెన్సిల్వేనియాలో జరుగుతుంది. బైడెన్‌తో జరిగిన చర్చలోని రూల్స్ అన్నీ దీనికి వర్తిస్తాయి. కానీ ఈసారి పూర్తిస్థాయిలో ప్రేక్షకులు కూడా ఉంటారని ట్రంప్ వెల్లడించారు. అయితే.. ఈ డిబేట్, దాని కండీషన్స్‌కు హారిస్ అంగీకరించారా? లేదా అన్నది మాత్రం ఇంకా తెలియరాలేదు. ట్రంప్‌తో చర్చ గురించి ఆమె ప్రతినిధులు ఇంకా స్పందించలేదు. అయితే, ఆయనతో ముఖాముఖి చర్చకు తాను సిద్ధమేనని గతంలో కమలా హారిస్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అప్పటికి ఆమె అభ్యర్థిత్వం ఖరారు కాకపోవడంతో ట్రంప్ దానిపై స్పందించలేదు. తాజాగా హారిస్ పోటీ ఖాయమవడంతో డిబేట్‌కు అంగీకరిస్తున్నట్లు మాజీ అధ్యక్షుడు పేర్కొన్నారు. కమలా హారిస్, ట్రంప్ మధ్య ముఖాముఖి చర్చ జరిగితే.. అది ఈ ఎన్నికల్లో అధ్యక్ష అభ్యర్థుల మధ్య జరగనున్న రెండో డిబేట్ కానుంది.

జూన్‌లో బైడెన్, ట్రంప్ మధ్య తొలి డిబేట్ జరిగిన సంగతి తెలిసిందే. ఆ చర్చకు ప్రేక్షకులను అనుమతించలేదు. ఆ డిబేట్ తర్వాతే బైడెన్ అభ్యర్థిత్వంపై సొంత పార్టీ నేతల నుంచి వ్యతిరేకత మరింత తీవ్రమైంది. దీంతో అధ్యక్ష రేసు నుంచి ఆయన వైదొలిగి కమలా హారిస్ పేరును ప్రతిపాదించారు.

# సిద్దిపేట జిల్లాలో అడుగంటుతున్న ప్రాజెక్టులు

- మిడ్ మానేరు నుంచి నీటిని పంపింగ్ చేయండి
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌కు హరీష్ రావు లేఖ

**హైదరాబాద్, ప్రజానావ:** సిద్ధిపేట జిల్లాలోని ప్రాజెక్టులు అడుగంటిపోతున్నాయని, జలాశయాల్లో నీళ్లు లేక, వర్షాలు రాక రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని హరీశ్‌రావు అన్నారు. పంటలు వేయాలా? వద్దా అనే అయోమయంలో రైతులు ఉన్నారని చెప్పారు. మిడ్‌మానేరు నుంచి నీటిని పంపింగ్ చేసేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలంటూ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి లేఖ రాశారు. గతేడాది ఆగస్టులో ఆయా జలాశయాల్లో నీరు నిల్వ ఉన్నదని పేర్కొన్నారు. 'సిద్ధిపేట జిల్లాలోని అన్నపూర్ణ (అంతగిరి) రిజర్వాయర్, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్‌లు పూర్తిగా నీళ్లు లేక రిజర్వాయర్లు అడుగంటిపోయే పరిస్థితికి చేరుకున్నాయి. గత సంవత్సరం ఇదే ఆగస్టు నెలలో అనంతగిరి రిజర్వాయర్‌లో 3.32 టీఎంసీల నీళ్లు ఉంటే ప్రస్తుతం 0.75 టీఎంసీలు, రంగనాయక సాగర్‌లో 2.38 టీఎంసీలకుగాను ప్రస్తుతం 0.67 టీఎంసీలు, మల్లన్నసాగర్‌లో 18 టీఎంసీలకుగాను ప్రస్తుతం 8.5 టీఎంసీలు, కొండ పోచమ్మ సాగర్‌లో 10 టీఎంసీలకుగాను ప్రస్తుతం 4.5 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. ఒకవైపు రిజర్వాయర్లలో నీళ్లు లేక, మరోవైపు వర్షాలు కురవక రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. పంటలు వేయాలా వద్దా అనే అయోమయంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. గత సంవత్సరం ఇదే సమయంతో పోలిస్తే జిల్లాల పంటల సాగు విస్తీర్ణం కూడా తగ్గి పోయింది. కాబట్టి రాజకీయాలు పక్కనబెట్టి మిడ్ మానెర్ నుండి అన్నపూర్ణ రిజర్వాయర్, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్‌లకు నీటిని పంపింగ్ చేసేలా ఇరిగేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేయాలని, అదేవిధంగా కాలువల ద్వారా నీటిని విడుదల చేసి ఆయకట్టుకు నీళ్లందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా రైతాంగం పక్షాన కోరుతున్నానని లేఖలో పేర్కొన్నారు.

# మను బాకర్‌కు నిరాశ

## త్రుటిలో చేజారిన పతకం



**పారిస్:** ఒలింపిక్స్‌లో మూడో పతకం సాధించాలనే షూటర్ మను బాకర్ తృటిలో చేజారింది. శనివారం జరిగిన మహిళల 25 మీటర్ల పిస్టల్ విభాగం ఫైనల్లో మను బాకర్ నాలుగో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. దీంతో పారిస్ ఒలింపిక్స్‌లో మూడో పతకం సాధించాలనే మను బాకర్ కల చెదిరి పోయింది. ఈ గేమ్స్‌లో మను ఇప్పటికే రెండు కాంస్య పతకాలు సాధించిన సంగతి తెలిసిందే. మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్‌తో పాటు మిక్స్‌డ్ టీమ్ విభాగంలో సరబ్‌జ్యోత్ సింగ్‌తో కలిసి కాంస్య పతకాలు సాధించింది. ఇక 25 మీటర్ల పిస్టల్ విభాగంలో కూడా ఫైనల్‌కు చేరడంతో మను పతకం ఆశలు చిగురించాయి. కానీ ఫైనల్‌లో మను చివరి వరకు గట్టిగా పోరాడినా ఫలితం లేకుండా పోయింది. స్టేజ్ వన్‌లో మను కాస్త నెమ్మదిగా ఆడింది. సిరీస్ ఒకటిలో కేవలం రెండు షాట్లను మాత్రమే కొట్టింది. అయితే ఆ తర్వాత మెరుగైన ప్రదర్శనతో ముందుకు సాగింది. సిరీస్ 2, 3లలో నాలుగేసి షాట్లు కొట్టి సత్తా చాటింది. ఆరో సిరీస్ ముగిసే సమయానికి మను బాకర్ ఏకంగా రెండో స్థానానికి దూసుకెళ్లింది. దీంతో మనుకు ఏదో ఒక పతకం ఖాయమని అందరూ భావించారు. కానీ బరిలో ఉన్న ప్రత్యర్థులు పట్టువదలకుండా పోరాడారు. దీంతో మనుబాకర్‌కు షాక్ తప్పలేదు. ప్రత్యర్థి షూటర్లు అసాధారణ ఆటతో ఒక్కసారిగా పుంజుకున్నారు. ఈ క్రమంలో మను కాస్త ఒత్తిడికి గురైంది. ఇదే సమయంలో ఏకాగ్రతను కోల్పోయి షాట్లను కొట్టడంలో విఫలమైంది. కీలక సమయంలో హంగేరి షూటర్ మేజర్ వెరోనికా 3 షాట్లను కొట్టి మను బాకర్‌ను వెనక్కి నెట్టి మూడో స్థానానికి చేరుకుంది. దీంతో వెరోనికాకు కాంస్య దక్కింది. మను బాకర్ మాత్రం నాలుగో స్థానానికే పరిమితమైంది. ఇక ఈ విభాగంలో కొరియా షూటర్ జిన్ యాంగ్ స్వర్ణం గెలుచుకోగా, ఫ్రాన్స్ షూటర్ కామెలీకి రజతం లభించింది.

### తల్లికి భావోద్వేగ పోస్ట్

ఫైనల్లో ఓడిన తర్వాత స్టార్ షూటర్ మను బాకర్ తన తల్లికి భావోద్వేగపూరిత సందేశాన్ని పంపింది. తాను ఈ స్థాయికి చేరానంటే తల్లే కారణమని ఆ సందేశంలో పేర్కొంది. నా కోసం అన్నింటిని త్యాగం చేసిన అమ్మకు ధన్యవాదాలు. మీ సహకారం వల్లే ఎన్నో చీకట్లను చీల్చుకుంటూ బయటకు రాగలిగాను. నా కోసం అన్నింటిని త్యాగం చేసిన మీకు సదా రుణపడి ఉంటాను. అమ్మా.. మిమ్మల్ని చాలా ప్రేమిస్తున్నాను. మీరు ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడుపుతూ దీర్ఘాయుష్షు కలిగి ఉండాలని భగవంతున్ని కోరుకుంటున్నాను. వీలైనన్ని సంవత్సరాలు మీరో నాతో ఉండాలి ఉంటు మను బాకర్ తన సందేశంలో పేర్కొంది. ఇక 25 మీటర్ల ఫైనల్లో నాలుగో స్థానంలో నిలువడం ఎంతో నిరాశ పరిచిందని ఆవేదన వ్యక్తం చేసింది. పతకం కోసం సర్వం ఒడ్డినా ఫలితం లేకుండా పోయింది. ఈ ఫలితం తనను ఎంతో మనో వేదనకు గురి చేసిందని మను వాపోయింది.



# దేశవాళీ క్రికెట్‌కు రెడీ

- ప్రాక్టీస్ ప్రారంభించిన షమీ
- పశ్చిమ బెంగాల్ తరఫున బరిలోకి

**ముంబై:** టీమిండియా సీనియర్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ దేశవాళీ క్రికెట్ ఆడేందుకు సిద్ధమయ్యాడు. వన్డే వరల్డ్‌కప్ తర్వాత మోకాలికి శస్త్రచికిత్స చేయించుకున్న షమీ అప్పటి నుంచి క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు. ఇక జాతీయ జట్టులోకి రావాలంటే ఎవరైనా సరే దేశవాళీ క్రికెట్‌లో ఆడాల్సిందేనని భారత క్రికెట్ బోర్డు (బీసీసీఐ) ఇటీవల కొత్త నిబంధనను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఈ నిబంధనను పాటించక పోవడంతో భారత యువ క్రికెటర్ ఇషాన్ కిషన్ భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. ఇషాన్‌పై క్రమశిక్షణ చర్యలకు దిగిన బీసీసీఐ ఏకంగా అతని సెంట్రల్ కాంట్రాక్ట్‌ను రద్దు చేసింది. అప్పటి నుంచి భారత క్రికెటర్లు బిసిసిఐ షరతు విషయంలో జాగ్రత్త తీసుకుంటున్నారు. తాజాగా షమీ కూడా బీసీసీఐ నిబంధనలకు అనుగుణంగా దేశవాళీ క్రికెట్‌లో ఆడాలని నిర్ణయించాడు. ఇప్పటికే ప్రాక్టీస్‌ను ప్రారంభించిన షమీ పశ్చిమ బెంగాల్ తరఫున దేశవాళీ క్రికెట్‌లో ఆడేందుకు సిద్ధమని ప్రకటించాడు. తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకునేందుకు డొమిస్టిక్ క్రికెట్‌ను వేదికగా చేసుకోవాలని షమీ భావిస్తున్నాడు. ఈ క్రమంలో దేశవాళీ క్రికెట్‌లో ఆడేందుకు సిద్ధమయ్యాడు. సెప్టెంబర్‌లో బంగ్లాదేశ్‌తో జరిగే టెస్టు సిరీస్ నాటికి పూర్తి ఫిట్‌నెస్‌ను సంతరించుకోవాలనే పట్టుదలతో షమీ ఉన్నాడు. కాగా, ఆరు నెలల నుంచి షమీ ఆటకు దూరంగా ఉన్నాడు. కాగా, దేశవాళీలో కనీసం మూడు మ్యాచ్‌లను ఆడాలనే లక్ష్యంతో ఉన్నాడు. కాగా, రానున్న రోజుల్లో మళ్లీ భారత జెర్సీని ధరించడమే తన ముందున్న ప్రధాన లక్ష్యమని షమీ పేర్కొన్నాడు. ఇందు కోసం ఎన్ని కష్టాలు ఎదురైనా తట్టుకుని ముందుకు సాగుతానని స్పష్టం చేశాడు.



# గురి తప్పింది

## క్వార్టర్ ఫైనల్లో దీపిక కుమారి పరాజయం

**పారిస్:** మహిళల ఆర్చరీ వ్యక్తిగత విభాగంలో భారత స్టార్ ఆర్చర్ దీపికా కుమారి పోరాటం క్వార్టర్ ఫైనల్లోనే ముగిసింది. శనివారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో దీపిక ఓటమి పాలైంది. దక్షిణ కొరియా ఆర్చర్ నామ్ సుహ్యెన్‌తో జరిగిన క్వార్టర్ ఫైనల్ పోరులో దీపిక 4-6 తేడాతో పరాజయం చవిచూసింది. తొలి సెట్‌లో దీపిక మెరుగైన ప్రదర్శన చేసింది. ప్రత్యర్థి నుంచి గట్టి పోటీ ఎదురైనా తట్టుకుంటూ నిలబడింది. ఇదే క్రమంలో 28-26 తేడాతో సెట్‌ను దక్కించుకుంది. రెండో సెట్‌లో మొదటి బాణం విసిరి ఏకంగా పది పాయింట్లు సాధించింది. కానీ ఆ తర్వాత గురి తప్పి ఆరు పాయింట్లే దక్కించుకుంది. దీంతో సెట్‌ను కోల్పోయింది. కానీ మూడో సెట్‌లో మళ్లీ పుంజుకుంది. అద్భుత ప్రదర్శనతో అలరించిన దీపిక 29-28తో సెట్‌ను దక్కింది. ఆ తర్వాత ప్రత్యర్థి నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురైంది. ఇదే సమయంలో దీపిక వరుసగా రెండు సెట్లను కోల్పోయింది. ఇక కీలక సమయంలో రెండు సెట్లను గెలిచినా ఫలితం లేకుండా పోయింది. ప్రత్యర్థి నామ్ అసాధారణ ఆటతో మ్యాచ్‌ను గెలిచి సెమీస్‌కు దూసుకెళ్లింది. మరోవైపు భజర్ కౌర్ పోరాటం కూడా ముగిసింది. భజన్ కౌర్ శనివారం జరిగిన ప్రిక్వార్టర్ ఫైనల్లో పరాజయం పాలైంది. ఇండోనేసియా ఆర్చర్ చోరునిసాతో జరిగిన పోరులో భజన్ చివరి వరకు పోరాడి ఓడింది. నువ్వానేనా అన్నట్టు సాగిన పోరులో చోరునిసా 6-5 తేడాతో భజన్ కౌర్‌పై వజియం సాధించింది.

# పడి లేచిన బంగారం



**న్యూఢిల్లీ:** మన దేశంలో బంగారమంటే ఇష్టపడని వారెవ్వరూ ఉండరు. ముఖ్యంగా మహిళ లు బంగారు ఆభరణాలను ధరించడానికి చాలా ఆసక్తి చూపుతారు. పండగలు, శుభకార్యాలు, ఇతర ముఖ్యమైన సమయాల్లో బంగారానికి ఎంతో ప్రాధా న్యం ఉంటుంది. బహుమతులను బంగారం రూపంలో అందజేయడం మన సంప్రదాయం. కాబట్టి దేశంలో బంగారం ధర ఎప్పుడూ పెరుగు తూనే ఉంటుంది. అయితే ఇటీవల కేంద్ర బడ్జెట్ లో బంగారంపై దిగుమతి సుంకం తగ్గించిన నేపథ్యంలో దేశంలో బంగారం ధర స్వల్పంగా తగ్గింది. అనంతరం తిరిగి పుంజుకుంది. దీనికి కొన్ని కారణాలు ఉన్నాయి. బంగారం, వెండి, ప్లాటినంపై కస్టమ్స్ సుంకాలను తగ్గించాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు జూలై 23న ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఈ అంశాన్ని చేర్చింది. ఈ ప్రకటన తర్వాత బంగారం ధర స్వ ల్పంగా తగ్గింది. అనంతరం తిరిగి మళ్లీ పెరుగు తోంది. ఎందుకంటే సుంకం తగ్గింపు ప్రభావం కన్నా సెంట్రల్ బ్యాంక్ కొనుగోళ్లు, భవిష్యత్ ఆర్థిక విధానాలు ఎక్కువ ప్రభావం చూపాయి. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎమ్సీఎక్స్)లో బంగారం ఫ్యూచర్ల ధరలు గణనీయంగా పెరిగాయి. ఆగస్టు రెండో తేదీ నాటికి 10 గ్రాములకు రూ.641 పెరిగి రూ.70,595కి చేరుకుంది. న్యూయార్క్‌లో బంగారం ఫ్యూచర్స్ 1.12 శాతం పెరిగాయి. ఔన్సు రూ.2,508.60కు చేరింది.

### పెరుగుతున్న ధర

బంగారంపై దిగుమతి సుంకం తగ్గితే ధర కూడా తగ్గిపోవాలి. దానికి విరుద్ధంగా పెరగడానికి అనేక కారణాలున్నాయి. సెప్టెంబర్‌లో వడ్డీరేట్ల తగ్గుదల, సెంట్రల్ బ్యాంక్ కొను గోళ్లు, ముఖ్యంగా భౌగోళిక, రాజకీయ పరిస్థితులు దీనికి కారణమని మార్కెట్ నిపుణులు చెబుతున్నా రు. ముఖ్యంగా ఆసియాలో అభివృద్ధి చెందుతున్న మార్కెట్లతో పాటు ఈటీఎఫ్ లు, దుకాణాల్లో భౌతిక కొనుగోళ్లు పెరగడం దీనికి కారణమని భావిస్తున్నారు. ప్రస్తుతం పది గ్రాముల బంగారం ధర రూ.71వేల నుంచి రూ.71,700 లకు పెరిగిందని, సమీపంలో మరింత పెరుగుతుం దని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.




# రెండో వన్డేకు వాన ముప్పు

**కొలంబో:** శ్రీలంక పర్యటనలో తొలి షాక్ తిన్న భారత జట్టు రెండో వన్డేలో విజ యంపై కన్నేసింది. మరోవైపు ఆఖరిదాకా పోరాడిన ఆతిథ్య లంక ఈసారి బోణీ కొట్టాల నే పట్టుదలతో ఉంది. అయితే.. ఆగస్టు 4వ తేదీ ఆదివారం టీమిండియా, లంక మధ్య జరుగ బోయే రెండో వన్డేకు వాన ముప్పు పొంచి ఉంది. ప్రేమదాస స్టేడియంలో మ్యా చ్ ఆరంభానికి ముందే వర్షం పడనుందని అక్కడి వాతావరణ శాఖ తెలిపింది. ఆదివా రం మధ్యాహ్నం 12 గంటలకు వాన కురిసే అవకాశం 38 శాతం ఉందని, అదే సాయం త్రం పూట చినుకులు పడేందుకు 41 శాతం నుంచి 63 శాతం అవకాశం ఉందని సమా చారం. ఒకవేళ వాన కారణంగా రెండో వన్డే రద్దయితే మూడో మ్యాచ్ రసవత్తరంగా సాగనుంది. సిరీస్ విజేత దాంతో, సిరీస్‌లో బోణీ కొట్టేది ఎవరు? అని ఆసక్తి మొదలైంది.

# రోహిత్ ఖాతాలో మరో రికార్డు



**ముంబై:** టీమ్ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ తన హిట్టింగ్ స్టైల్‌తో క్రికెట్‌లో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకు న్నాడు. తనదైన స్టైలిష్ షాట్లు, హిట్టింగ్‌తో ప్రేక్షకులను తెగ అలరిస్తాడు. వీలుచిక్కినప్పు డల్లా బంతిని గ్రౌండ్ బయటకి పంపిస్తుంటా డు. అయితే ఈ దిగ్గజ బ్యాటర్ శ్రీలంకతో జరిగిన తొలి వన్డేలో మరో రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో కెప్టెన్‌గా వ్యవహరించి అత్యధిక సిక్సర్ల బాదిన బ్యాటర్‌గా రోహిత్ నిలిచాడు. శ్రీలంక జరిగిన మొదటి వన్డేలో ఈ ఫీట్‌ను హిట్ మ్యాన్ టచ్ చేశాడు. 47 బంతులు ఎదుర్కొ న్న హిట్‌మ్యాన్ 7 ఫోర్లు, 3 సిక్సర్లు బాది 58 పరుగలు చేశాడు. ఈ క్రమంలో రోహిత్ శర్మ పలు రికార్డును బద్దలు కొట్టాడు.

### అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన కెప్టెన్లు..

అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక సిక్సర్లు సాధించిన కెప్టెన్‌గా రోహిత్ శర్మ చరిత్ర సృష్టించాడు. ఈ క్రమంలో ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ ఇయాన్ మోర్గాన్ రికార్డును బ్రేక్ చేశాడు. కెప్టెన్‌గా మోర్గాన్ 180 ఇన్నింగ్స్‌లలో 233 సిక్స్‌లు బాదగా.. రోహిత్ కేవలం 134 ఇన్నింగ్స్‌లలోనే 234 సిక్స్‌లు కొట్టేశాడు. వీరిద్దరి తరువాత ఎంఎస్ ధోని, రికీ పాంటింగ్‌లు ఉన్నారు.

### ఓపెనర్‌గా 15వేల పరుగులు..

ఓపెనర్‌గా రోహిత్ శర్మ 15వేల పరుగుల మైలురాయిని చేరుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో వేగంగా 15వేల పరుగులు చేసిన రెండో ఓపెనర్‌గా రికార్డులకు ఎక్కాడు. సచిన్ 331 ఇన్నింగ్స్‌ల్లో ఈ ఘనత సాధించగా.. రోహిత్ 352 ఇన్నింగ్స్‌ల్లో అందుకున్నాడు.

# 22ఏళ్ల స్విమ్మర్‌కు 4 గోల్డ్ మెడల్స్



**పారిస్:** పారిస్ ఒలింపిక్స్‌లో ఫ్రాన్స్‌కు చెందిన ఓ కుర్రాడు సంచలనం సృష్టించాడు. 22ఏళ్ల స్విమ్మర్ లియోన్ మార్చండ్ ప్రస్తుత ఒలింపిక్స్‌లో 4 బంగారు పతకాలు సాధించి ఔరా అనిపించాడు. అందులో రెండు పతకాలు ఒక్క రాత్రిలోనే సాధించి చరిత్ర సృష్టించాడు. 1976 తర్వాత స్విమ్మింగ్‌లో ఒక్క రాత్రిలో రెండు గోల్డ్ మెడల్స్ సాధించిన తొలి అథ్లెట్‌గా నిలిచాడు. గురువారం జరిగిన 200మీటర్ల బటర్‌ఫ్లై, 200మీటర్ల బ్రెస్ట్‌స్ట్రోక్ రెండు వేర్వేరు ఈవెంట్‌లలో 2 స్వర్ణ పతకాలు నెగ్గగా, శుక్రవారం అర్ధరాత్రి 200మీటర్ల ఇండివిజ్యువల్ మెడ్లీలో పసిడి పట్టేశాడు. కాగా, జులై 29న 400మీటర్ల ఇండివిజ్యువల్ మెడ్లీలో నెగ్గి ఫస్ట్ గోల్డ్ మెడల్ ముద్దాడాడు. దీంతో పారిస్ ఒలింపిక్స్‌లోనే లియోన్ ఖాతాలో 4 బంగారు పతకాలు చేరాయి.

Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. RNI NO: TELTEL/2023/87657